WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా
మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో
పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 62
గురువారం
07.11. 2024

# నాణ్యమైన విద్యే లక్ష్యం

- 14న ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు
- వచ్చే అకడమిక్ ఇయర్లోగా అందుబాటులోకి..
- సామాజిక న్యాయం కోసమే కులగణన
- దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
- గురుకుల విద్యార్థుల ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి
- డైట్‌చార్జీల పెంపుపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశా లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు.

**హైదరాబాద్, నవంబర్ 6 :** సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పు కొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామ న్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నా మని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

మిగతా 2 లో



# గెస్ట్ లెక్చరర్లకు న్యాయం జరిగేనా..?



- ఏ ప్రభుత్వం ఉన్నా మారని తలరాతలు
- ఏళ్లుగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో వెట్టి చాకిరి
- జేఎల్ రిక్రూట్ మెంట్ పూర్తి కావడంతో రోడ్డున పడనున్న గెస్ట్ లెక్చరర్లు
- బ్రెయిన్ స్ట్రోక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఓ గెస్ట్ లెక్చరర్

**వారధి న్యూస్, హైద్రాబాద్ :**

రెగ్యులర్ జూనియర్ లెక్చరర్ల నియామకం పూర్తి కావడంతో వెంటనే గెస్ట్ లెక్చరర్లు పని చేస్తున్న స్థానాలలో రెగ్యులర్ లెక్చరర్లు జాయిన్ కాబొతున్నారు. దీంతో పదేళ్లుగా జూనియర్ కాలేజీల్లో పనిచేసిన గెస్ట్ లెక్చరర్లు తమ ఉద్యోగం పోతుందన్న ఆందోళనతో తీవ్ర ఒత్తిడికి గురవతున్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో హిస్టరీ/సివిక్స్ గెస్ట్ లెక్చరర్ రాధ తీవ్ర మానసిక ఒత్తిడికి గురై బ్రెయిన్ స్టోక్ తో ఆసుపత్రిలో చేరింది. ప్రస్తుతం ఈ గెస్ట్ లెక్చరర్ ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో కుటుంభ సభ్యులతో పాటు ఇతర గెస్ట్ లెక్చరర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మిగతా 5 లో

గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో ఏళ్లుగా విధులు గెస్ట్ లెక్చరర్లు (అతిథి అధ్యాపకులు) మరి కొద్ది రోజుల్లోనే రోడ్డున పడనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 402 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 2వేల మంది గెస్ట్ లెక్చరర్లు ఏళ్లుగా పనిచేస్తూ నిరుపేద ఇంటర్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలను నమ్ముకొని ఇన్నాళ్లు పనిచేసినా వీరికి కనీసం నెలవారి జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. అంతేకాదు నెలల తరబడి పెండింగ్ లో ఆ తర్వాత ఇచ్చే జీతాలు కూడా కేవలం పీరియడ్ల వారిగా చెల్లిస్తున్నారు. అయినా ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని ఏళ్లుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను మరి కొద్ది రోజుల్లోనే ఇంటికి పంపించేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యిందన్నది బహిరంగ రహస్యమే.

# ట్రంప్ 2.0

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ చారిత్రక విజయం



7 లో..



నిర్మాణాలకు అనుమతి

## హైడ్రా ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటీ సిఎం భట్టి

వివరాలు 2వ పేజీలో



మామునూరు ఎయిర్‌పోర్టుకు

## మహర్దశ

- పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా నిర్మాణం..
- అధికారులతో మంత్రి కోమటిరెడ్డి

..వివరాలు 2లో..

# గల్ఫ్ ఏజెంట్ మోసం

- గుండెపోటుతో మాజీ జర్నలిస్టు మృతి
- కొడుకును యూరప్‌పంపుతానని రూ.5లక్షలు వసూలు
- తీరా కజకిస్తాన్‌కు పంపిన వైనం
- 15 రోజులకే తిరిగి వచ్చిన కొడుకు
- మనస్థాపంతో మాజీ జర్నలిస్టు మృతి
- ఏజెంట్‌ఇంటి ఎదుట మృతదేహంతో బంధువుల ఆందోళన

2 లో..





అప్పుల బాధకు

## కుటుంబం బలి

- గోదావరిలో దూకిన ముగ్గురు
- తల్లిని కాపాడిన పోలీసులు
- తండ్రి, కూతురు గల్లంతు
- కూతురు సంగతి తెలుస్తామని వ్యాపారుల హెచ్చరిక
- ఇంటికి మనుషులను పంపుతామని బెదిరింపు

వివరాలు 2వ పేజీలో

# వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే

- ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు

.. 3లో





## ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం

- ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఓకే
- వెయ్యికోట్లు పెట్టుబడులు లక్ష్యంగా పాలసీ
- వివరాలు వెల్లడించిన మంత్రిపార్థసారథి

**అమరావతి, నవంబర్ 6 :** ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.

మిగతా 2 లో



మాజీ సర్పంచ్‌ల

## సమస్యలు పట్టవా

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

..వివరాలు 2లో..

## మామునూరు ఎయిర్‌పోర్టుకు

# ఇక మహర్దశ

**హైదరాబాద్, నవంబర్ 6 :** మామునూరుకు ఇక మహర్దశ పట్టనుంది. దీనిని పూర్తిస్థాయి ఎయిర్-పోర్టుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. దీంతో ఈ ప్రాంత ప్రజల అవసరాలతో పాటు, పర్యాటకంగా మంచి ఫలితం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్‌లోని మామునూర్ ఎయిర్ పోర్ట్ కోసం భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి.. మూడేళ్లలో విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాత్కాలిక ఏర్పాట్ల కన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణపనులు పూర్తిచేయాలని సూచించారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మామునూర్ ఎయిర్ పోర్ట్‌పై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ 15 రోజులకోసారి పనుల పురోగతిపై తాను సమీక్ష చేస్తానని మంత్రి తెలిపారు. విమానాశ్రయాన్ని నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలన్నారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యిస్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్‌కు వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులను పరిశీలిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి కోటిన్నర విరాళం



**హైదరాబాద్, నవంబర్ 6 :** తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలకవర్గం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటిన్నర(రూ. 1,51,01,116 ) విరాళం అందించింది. బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీజీ కాబ్ పాలవర్గం సభ్యులు కలిశారు. ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. సీఎంను కలిసిన వారిలో ఎం రవీందర్ రావు, వైస్ చైర్మన్ కే. సత్తయ్య, పలువులు డైరెక్టర్లు ఉన్నారు. ఇదిలావుంటే బిఆర్‌ఎస్ నేత కాసాని జ్ఞానేశ్వర్ కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు.

# గల్ఫ్ ఏజెంట్ మోసం

- **గుండెపోటుతో మాజీ జర్నలిస్టు మృతి**
- **కొడుకును యూరప్‌పంపుతానని రూ.5లక్షలు వసూలు**
- **ఏజెంట్‌ఇంటి ఎదుట మృతదేహంతో బంధువుల ఆందోళన**



వన్నెల్దేవి రాజేష్(ఫైల్)



గల్ఫ్ ఏజెంట్ ప్రసాద్

ఆర్మూర్, నవంబర్ 6 : నిజామాబాద్‌జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలోని గల్ఫ్ ఏజెంట్ డికొండ ప్రసాద్ ఇంటి ముందు బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన వన్నెల్దేవి రాజేష్(60), మృతదేహంతో వారి కుటుంబీకులు నిరసన తెలిపారు. మృతుడు రాజేష్ గతంలో టీవీ9 రిపోర్టర్ గా ఆర్మూర్ లో పనిచేశారు. మృతుడు రాజేష్ కొడుకు సృజన్ తెలిపిన వివరాల ప్రకారం, గత ఏడాది క్రితం సృజన్ ను యూరప్ పంపించేందుకు ఏజెంట్ ప్రసాద్ కు రూ. 5 లక్షలు చెల్లించాడు. ఏజెంట్ యూరప్ పంపకుండా సృజన్ ను కజికిస్తాన్ దేశంకు పంపడంతో అక్కడ పని లేక 15 రోజుల క్రితం స్వదేశానికి తిరిగి వచ్చాడు. అప్పటి నుండి కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని ఏజెంట్ ప్రసాద్ ఇంటికి తిరుగుతున్న రాజేష్ బుధవారం ఉదయం కూడా వెళ్ళగా ఏజెంట్ డబ్బులు ఇవ్వనని మొండికేశాడు. దీంతో మనస్థాపానికి గురైన రాజేష్ ఇంటికి వెళ్ళగా గుండెపోటు రావడంతో కుటుంబీకులు వెంటనే ప్రైవేటు హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఏజెంట్ ఇంటి ముందు మృతదేహంతో నిరసన తెలపడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఏజెంట్ స్థానికంగా లేకపోవడంతో అతనితో ఫోన్ లో మాట్లాడి ఆర్మూర్ కు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. అనంతరం మృతదేహాన్ని మృతుడి స్వగ్రామం తొర్లికొండకు తీసుకువెళ్ళిన కుటుంబీకులు అంత్యక్రియలు నిర్వహించారు.

# అప్పుల బాధకు కుటుంబం బలి



**బాసర, నవంబర్ 6 :** అప్పుల వారి వేధింపులకు ఓ కుటుంబం బలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాల్కల్ రోడ్‌లో ఉప్పలించి వేణు, అతని భార్య అనురాధ, కూతురు పూర్ణిమ నివాసం ఉంటున్నారు. వీరు నిజామాబాద్ జిల్లా కేంద్రంగా చిరు వ్యాపారం చేసుకుంటున్నారు. గంజ్ మార్కెట్‌లో ఇద్దరు వ్యాపారులైన రోషన్, వికాస్ దగ్గర వేణు సుమారు 3 లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు. తీసుకున్న అప్పు సకాలంలో తీర్చలేదని, అందుకు చక్రవడ్డీ వేసి కట్టాలని, లేకుంటే వయసున్న వారి కూతురు సంగతి తేలుస్తామని ఇంటికి మనషులను పంపి బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపులు తట్టుకోలేక తనువు చాలించాలని మూకుమ్మడిగా నిర్ణయం తీసుకున్నారు. బుధవారం బాసరకు కుటుంబ సమేతంగా చేరుకుని మొదటి ఘాట్ వద్ద గోదావరిలో పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన గమనించిన స్థానికులు కొందరు తల్లిని కాపాడారు. తండ్రి మృతదేహం లభ్యం కాగా, కుమార్తె గల్లంతైంది. ఆమె మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, అప్పులవారి బెదిరింపులు, వేధింపులు భరించలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యకు తెగబడ్డామని తల్లి అనురాధ తెలిపింది. సంఘటన స్థలం వద్ద చేరుకున్న ఎస్సై మహేష్, సీఐ మల్లేష్ వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.

# నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయ బోతున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మాణాలకు అనుమతి హైడ్రా ఇవ్వదు




**హైదరాబాద్,నవంబర్ 6 :** బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ట్రంప్ గెలుపుతో భారత్ బంధం

# మరింత బలోపేతం

### అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ,నవంబర్ 6 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్వీట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు. స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.

## రోడ్ల మరమ్మత్తులో ఇంత నిర్లక్ష్యమా : కోమటిరెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6 :** వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్‌అండ్ బీ ఆఫీసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్ మాత్రమే కావాలని అధికారులపై ఫైర్ అయ్యారు. మీరేమో ప్రతి రివ్యూలో రోడ్లు బాగున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాగాలేవంటున్నారని..ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి..నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్యాచ్‌వర్క్‌చేయడానికి ఇంత లేట్ ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. పార్ట్‌హోల్స్ నింపకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పనితీరుపై ఇకపై ప్రతివారం రివ్యూ చేయాలని చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, స్పెషల్‌సెక్రటరీ దాసరి హరిచందనను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ

### కులగణనపై వివరించిన సీఎం



**హైదరాబాద్,నవంబర్6 :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. 2025లో చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను సీఎం కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

## కుల వివక్ష నిర్మూలనకే కులగణన: కొండా సురేఖ



**హైదరాబాద్, నవంబర్ 6 :** రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

# మాజీ సర్పంచ్‌ల సమస్యలు పట్టవా

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,నవంబర్ 6 :** రాష్ట్రంలో సర్పంచ్‌లు తమ సమస్యల పట్ల ఆందోళన చేస్తుంటే పట్టించుకోరా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మ్యానిఫెస్టోను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆయన ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు గత కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై బండి సంజయ్ స్పందిస్తూ కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో 73వ, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం, స్థానిక సంస్థల మూడంచెల వ్యవస్థకు బాధ్యతలు, నిధులు, స్థానిక అభివృద్ధి పనుల నిర్వహణను అప్పగించడం ద్వారా పంచాయతీల గత వైభవంతో పునరుజ్జీవింపబడుతుందని చెప్పినట్లు బండి గుర్తు చేశారు. అందుకు విరుద్ధంగా ఇప్పుడు ఆ హామీలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

www.varadhinews.com

3
గురువారం
07.11.2024

వారధి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్

# తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం




- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, నవంబర్ 6 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

# వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే




- ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కెటిఆర్ ఘాటు హెచ్చరికలు

హైదరాబాద్, నవంబర్ 6 : ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళు ళ్ళ జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు 11వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ముందే ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా రేవంత్ రెడ్డి ఉద్యోగం పోయినట్లు పోతుందని హెచ్చరించారు. కేబినెట్‌లో కూర్చున్న మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి ఈ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయమన్న అసలు తెలుసా అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళు ళ్ల మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. కోహినూర్ హోటల్ లో అదానీ కాళ్లు మొక్కి ఏం కాకుండా పొంగులేటి బతిమిలాడుకున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్రం సంస్థలు ఎందుకు విచారణ జరపటం లేదు.. సీవీసీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. పొంగులేటి అరెస్ట్ అవుతాడంటూ అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని కేటీఆర్ సెటైర్ వేశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారని ప్రశ్నించారు. గోదావరి నీళ్లను హైదరాబాద్ కు తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో అయిపోయే దానికి రూ. 5500 కోట్ల భారీ స్కాం చేయబోతున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాట్లాడటం కాదని.. ఆర్ఆర్ ట్యాక్స్ అన్నారు కదా.. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడ నిరాటకంగా ఆర్ ఆర్ ట్యాక్స్ తో పాటు బిల్డర్ల నుంచి గజానికి వంద వసూలు చేస్తున్నారని తెలిపారు. అయినా కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ఇంత అరాచకంగా కుంభకోణాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. సుంకిశాల ప్రమాదానికి సంబంధించిన కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టటంతో ఇప్పుడు ఆ కమిటీ రిపోర్ట్ ను రేవంత్ రెడ్డి తారుమారు చేసిన చేస్తారని ఆరోపించారు. వెంటనే ఆ రిపోర్ట్ ను బయటపెట్టాలని అన్నారు. లేదంటే ఆ కమిటీ రిపోర్ట్ ను ఏదో చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మేఘా ఇంజనీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రయోజనం కోసం మేడిగడ్డలో ఓ పర్రెను పట్టుకొని లక్ష కోట్ల కుంభకోణం అన్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ పర్రె విషయంలో ఈ అరాచక శక్తులే ఏదో కుట్ర చేశారని తన అనుమానం అని అన్నారు. మేడిగడ్డ వద్ద ఇప్పటికీ రిపేర్లు చేయకుండా అది కొట్టుకుపోవాలనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారం

### అక్రమాలపై కూపీ లాగుతున్న ఎసిబి

హైదరాబాద్,నవంబర్6 : ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా–ఈ రేసింగ్ అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే విచారణ చేపట్టింది. ఈ కేసులో రెగ్యులర్ ఎంక్వయిరీని మొదలుపెట్టింది. అక్రమాలు ఎలా జరిగాయి అనేదానిపై ఏసీబీ విచారణ జరుపనుంది. రెండు రోజుల్లో కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చి విచారించే అవకాశం ఉంది. ఫార్ములా–ఈ రేసింగ్ సంబంధించి రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లించినట్లు ఏసీబీ గుర్తించింది. మునిసిపల్ శాఖ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ఆయా విదేశీ సంస్థలు, ప్రతినిధులకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు. రేస్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన గత ప్రభుత్వ పెద్దలకు కూడా నోటీసులు పంపించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో చోటుచేసుకున్నఅక్రమాలపై విచారణకు అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈ రేస్‌లో రూ.55 కోట్లు అక్రమాలు జరిగినట్లు గుర్తించిన మున్సిపల్ శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత వచ్చే వారం నుంచి కేసుతో సంబంధం ఉన్నవారందరికీ విడివిడిగా నోటీసులు ఇచ్చి, విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేయనున్నారు. 2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా–ఈ కార్ల పోటీ జరిగింది. దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న రెండోసారి అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం ఎంఏయూడీ రూ.55 కోట్లు చెల్లించింది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఆర్థిక శాఖ, ఇతర విభాగాల నుంచి ముందస్తు అనుమతులు లేకుండానే విదేశీ సంస్థలకు రూ.55 కోట్లు చెల్లించినట్లుగా తేల్చింది. ఈ రేసింగ్‌లో జరిగిన అక్రమాలపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది. దీనిని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ఏ కార్డులూ.. పోవు

## ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం

### శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం



రంగారెడ్డి, నవంబర్ 6 : తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్నన్నారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు. ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి, ఉద్యోగ వివరాలను తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్తే ఏ కారణంతో వెళ్లారనేది కూడా చెప్పాలి. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతున్నారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తున్నారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

## రాజకీయ లబ్ది కోసమే కులగణన

### ఇచ్చిన హామీలను అమలు చేయరెందుకు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి

హైదరాబాద్,నవంబర్6 : భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీశారు. వాటిని నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అది ఏమయ్యిందో ఎందుకు నిలదీయడంలేదన్నారు. 42శాతం శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వం కోర్టుల పేరు మీద తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీలున్నారని నిలదీసారు. ప్రభుత్వానికి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ఎ÷–లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్‌కు ముఖ్యమంత్రి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. కాగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ స్కీములపై ఆధారపడుతోందని అన్నారు.

## దళితబంధు ఇవ్వకపోతే రణరంగమే

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరిక



హుజూరాబాద్,నవంబర్ 6 : దళితబంధు రెండో విడత నిధుల విషయంలో తలతెగినా వెనకడుగు వేసేది లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. అందరికీ అండగా ఉంటా... ప్రభుత్వంతో కొట్లాడుతా. ఈ నెల 20లోగా నిధులు ఇవ్వకపోతే హుజూరాబాద్ నియోజకవర్గం రణరంగం అవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులను తిరగనివ్వబోమని స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. నాడు కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజూరాబాద్‌లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తున్నదని మండిపడ్డారు. దళిత బంధు నిధుల విషయంలో కాంగ్రెస్ నాయకులు.. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు తనను కావాలని బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాల్లో పలుమార్లు దళిత బంధుపై ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తు చేశారు. ఈ నెల 9న హుజూరాబాద్‌లోని తన ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి క్వింటాల్‌కు రూ.900 నష్టపోతూ అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## నాటు కోళ్ల పెంపకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం రాఘవపురం గ్రామంలో రైతు ఆకుల కృష్ణయ్య ఒకటిన్నర ఎకరాల్లో మామిడి తోట తో పాటు చేపడుతున్న నాటు కోళ్ల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాటు కోళ్ల పెంపకానికి రైతు నిర్మించిన షెడ్డు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, కోళ్ల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వాటి ద్వారా వచ్చే ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. కోతులు మరియు పిల్లులు రాకుండా రైతు ఏర్పాటు చేసిన సోలార్ ఫెన్సింగ్ ను, కోడిగుడ్ల పొదుగు చేసే యంత్రాన్ని పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం ఒక పంటపై ఆధారపడకుండా మామిడి తోటలో అంతర పంటగా జామ, బొప్పాయి మరియు నాటు కోళ్ల పెంపకం చేపట్టిన రైతు ఆకుల కృష్ణయ్యను అభినందించారు. దీనితోపాటు తేనెటీగల పెంపకం, నీటి కుంట ద్వారా చేపల పెంపకంచేపట్టాలని సూచించారు. మహిళా సమాఖ్య సంఘాలు వీరిని ఆదర్శంగా తీసుకొని నాటు కోళ్ల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం చేపట్టాలన్నారు. అనంతరం ఆకుల రామకృష్ణ అనే రైతు నాలుగు ఎకరాల పత్తి చేను లో అంతర పంటగా వేసిన మునగ మరియు ఆకుకూరలు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రైతులకు మునగ సాగువలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని రైతులకు తెలిపారు. కేవలం ఒకే పంట పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేపట్టవచ్చునన్నారు. మహిళా సమైక్యల ద్వారా రైతు కు అనుకూల ధర చెల్లించి మునగాకు సేకరించి మునగాకు పౌడర్ అమ్మడం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. రాఘవపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ బాటిల్ల తో తయారుచేసిన ఆకృతులను చూసి పంచాయతీ సిబ్బందిని అభినందించారు. అనంతరం సుజాతనగర్ గ్రామంలో మల్లెల వెంకట రామ ప్రసాద్ అనే రైతు నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్న నిమ్మ, ఆపిల్, అవకాడో, బాదం, జామ, ద్రాక్ష, కొబ్బరి, తదితర మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు మల్లెల వెంకట రామ ప్రసాద్ చేసే సాగు శిక్షణ కేంద్రంల ఉందని అభినందించారు. దీనితోపాటు ఔషధ మొక్కల పెంపకం, తేనెటీగల పెంపకం చేపట్టాలని రైతుకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, మహిళా సమాఖ్య సభ్యులు, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సర్వేలో ప్రజలందరూ పాల్గొనాలి

- సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం మరియు కుల సర్వే లో ప్రజ లందరూ పాల్గొనాలని సి.బి.ఎం ట్రస్ట్ చైర్పర్సన్ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ అన్నారు. బుధవారం అచ్చంపేట మున్సిపాలిటీ లోని మధుర నగర్ కాలనిలో సర్వేను ఆమె ప్రారంభించారు. ఈ సర్వే వల్ల రాష్ట్ర ప్రజల స్థితిగతులు ప్రభుత్వానికి అందుతుందని వాటి ద్వారా అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

వారధి న్యూస్, పెబ్బేరు: పెబ్బేర్ మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం అన్ని గ్రామాలలో ప్రారంభమైంది. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో 71 మంది ఎన్యూమారేటర్లు సర్వే లో పాల్గొన్నట్లు అదికారులు తెలిపారు. పెబ్బేరు మండల పరిధిలో మొత్తం 8762 ఇండ్లు ఉండగా ప్రతి గ్రామ పంచాయతీలు పరిధిలో నియమించబడిన ఎన్యూమారేటర్ బ్లాకులు లో గల ఇండ్లను వీరు ఇండ్ల జాబితా తయారు చేసి 9వ తేదీ నుండి వీరి యొక్క ఇండ్ల జాబితా లో గల కుటుంబం యొక్క వివరాలను ప్రొఫార్మాలో నింపవలసి ఉంటుందని తెలిపారు. బుదవారం మండలంలోని బునాదిపురం, బూడిదిపాడు సూగూరు, కొత్త సూగూరు మరియు రంగాపూర్ అయ్యవారిపల్లి, పాతపల్లి గ్రామాలలో మండల నోడల్ ఆఫీసర్ పి నాగేంద్రం, ఎంపీడీవో రవీంద్ర, తహశీల్దార్ డీ లక్ష్మి తదితరులు ఆ గ్రామాలలో జరుగుచున్న సర్వే విధానాలను పరిశీలించి తగు సూచనలను వారికి ఇవ్వడం ఇచ్చారు.

సర్వేలో గ్రామా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు విలుచేసే ప్రభుత్వ స్థలాన్ని రక్షించడంలో రెవెన్యూ అధికారులు విఫలం.?



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: నాగర్ కర్నూలు అచ్చంపేట పట్టణం దినదినంగా అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ స్థలాల పైన కొందరు రాజకీయ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. ప్రధానంగా అచ్చంపేట పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్డులో 293 సర్వే నెంబర్లు 4 ఎకరాల 20 రెండు గుంటలు ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ రికార్డులు చెప్తున్నాయి. కొందరు రాజకీయ నాయకులు గత 15 ఏండ్లుగా ఈ భూమిని కబ్జా చేయడానికి కన్నేశారు. కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ అధికారులు రక్షించడం వారి బాధ్యత. కానీ అచ్చంపేట రెవెన్యూ అధికారులు ఆ భూమిని ఇతర ప్రైవేటు వ్యాపారులు కొందరు కబ్జా చేయడానికి కుట్రలు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. నాగర్ కర్నూల్ అచ్చంపేట ప్రధాన రహదారి పక్కన 293 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు కంప తుమ్మ చెట్లను తొలగించి చదును (శుభ్రం) చేశారు. గత 15 ఏళ్లుగా ఈ భూమిపై కొందరు రాజకీయ నాయకులు ఆక్రమించుకొని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.వారధి ప్రతినిధి సేకరించిన వివరాల ప్రకారం 293 సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని 20 ఏళ్ల క్రితం రిటైర్మెంట్ ఆర్మీ జవాన్ కు ఇచ్చినట్లు రికార్డులో నమోదయి ఉంది. ఆ కుటుంబ సభ్యులు ఎవరూ దరిదాపుల్లో లేకపోవడం వల్ల పట్టణంలోని కొందరు రాజకీయ పార్టీల నాయకులు కన్ను ఆ భూమిపై పడింది. రాజకీయ నాయకులు అధికారులతో కుమ్మక్కై రెవిన్యూ అధికారులకు డబ్బులు ఆశ చూపి అక్రమంగా పట్టా చేసుకొని ఇతరులకు విక్రయించినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజా ప్రయోజనాల కోసం అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ స్థలం కొరత కారణంగా కొన్ని అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. ఇలాంటి విలువైన కోట్లు విలువ చసే ప్రభుత్వ స్థలం ప్రవేట్ వ్యక్తులు కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని అచ్చంపేట ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని అచ్చంపేట ప్రజలు కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



వారధి న్యూస్ మహబూబ్ నగర్ : పెన్సనర్ల అపరిష్కృత సమస్యల సాధన.కోసం ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలంగాణ ఆల్ పే న్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (%ూ్రా=ూ్రా%) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు %ూ్రా=ూ్రా% జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు నల్లబ్యాడ్జీలు ధరించి ప్లేకార్డ్స్ తో నిరసనచేశారు. ఈ కార్యక్రమానికి %ూ్రా=ూ్రా% జిల్లా అధ్యక్షులు కె.రామదాసు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు 11 నెలలు గడుస్తున్నా మొదటి తారీఖున జీతాలు తప్ప మిగతావి పట్టించుకోవడం లేదని, దసరాకు దీపావళి పడుగల సందర్భంగా 3 %ణూ% లు వస్తాయని, కనీసం రెండైనా వస్తాయని ఆశించిన పెన్షనర్లు ఒక్క డి ఎ ప్రకటన చేసి 17 వాయిదాలు చెల్లిస్తామని పేర్కొనడంతో తీవ్ర వేదనకు గురయ్యామని అన్నారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్పెన్షనర్లకు హెల్త్ కార్డ్ అన్నికార్పొరేట్ ఆస్పత్రులలో చెల్లు బాటు అయ్యేలా చేయాలన్నారు. ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని 2023 నుండి చెల్లించునట్లు అమలు చేయాలని ఈ అక్టోబర్ లోపేరుకపోయిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలని.,కామ్యూటేషన్ వాల్యూ నీ 15సం,,లకు కాకుండా12 సం,ల కే కుదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఆంజనేయులు, ప్ర,కార్యదర్శి బి. నరసింహ, ఉపాధ్యక్షులు జి.రాములు, యం.ప్రకాశరావు, సత్యనారాయణ, అనంతరాములు ప్రసంగించారు.

## పోలీసులకు చిక్కిన ఎలక్ట్రిక్ వైర్ల దొంగలు

- రూ.12.50 లక్షల నగదు, రెండు మినీ ట్రక్కులు, ఒక బైక్ స్వాధీనం
- షాద్ నగర్ ఏసీపీ ఎన్.సి.హెచ్.రంగస్వామి




వారధి న్యూస్, షాద్ నగర్: రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాల లోని సైబరాబాద్, రాచకొండ, మహబూబ్ నగర్ ప్రాంతాల పోలీసుల పరిధిలో రియల్ వెంచర్లలో ఉన్న అల్యూమినియం వైర్లు, ఎలక్ట్రిక్ వైర్లు, ఇతర ఇనుప సామాగ్రిని అత్యంత చాకచక్యంగా దొంగిలించి వాటిని వాహనాల ద్వారా తరలించి సొమ్ము చేసుకునే దొంగల ముఠాను రంగారెడ్డి జిల్లా షాద్ గర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సి.హెచ్. రంగస్వామి మీడియా సమావేశంలో ఈ చోరీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం... రంగారెడ్డి జిల్లా పాల్మాకులకు చెందిన కట్టా శ్రీనివాస్ (37), అతని బంధువు, పెద్ద తుప్పకు చెందిన కాకునూరి శ్రీకాంత్ (32), మహేశ్వరం మండలం నల్లచెరువు తండాకు చెందిన ఆటో డ్రైవర్ బానోత్ రాజు (35), ఉత్తర ప్రదేశ్ కు చెందిన వలస కార్మికుడు దిలావర్ (23) నలుగురు ఒక ముఠాగా ఏర్పడి వెంచర్లలో ఉన్న విద్యుత్ వైర్లు, ఇనుప సామాగ్రిని దొంగిలించి, వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఈ నలుగురిని అనుమానాస్పద స్థితిలో స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. వీరి వద్ద రూ.12.50 లక్షల నగదు, రెండు మినీ ట్రక్కులు, నాలుగు సెల్ఫోన్లు, ఒక హీరో హోండా ఫ్యాషన్ బైక్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ నలుగురిపై సైబరాబాద్, మహబూబ్ నగర్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో గత ఏడాదిన్నర కాలంగా 17 కేసులు నమోదైనట్లు ఏసీపీ రంగస్వామి వెల్లడించారు. షాద్ నగర్, తలకొండపల్లి, కడ్తాల్, నందిగామ, శంషాబాద్, జడ్చర్ల టౌన్, మహేశ్వరం, కందుకూరు, మంచాల ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు స్పష్టం చేశారు. ఆయా పోలీస్ స్టేషన్లలో మొత్తం 17 కేసులు ఈ నలుగురిపై ఉన్నట్లు వివరించారు. నిరంతరం చోరీలకు పాల్పడుతున్న ఈ నలుగురిపై పీడీ యాక్టు పెట్టే విధంగా ఉన్నతాధికారులకు సిఫార్సు చేయనున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల్లో ప్రధాన ముద్దాయి కట్ట శ్రీనివాస్ మొదట వెంచర్లలో రిక్కీ నిర్వహిస్తాడని, ఆ తర్వాత అతని బంధువు కాకునూరి శ్రీకాంత్, బానోత్ రాజులకు మినీ ట్రక్కులు ఉండడంతో వాటిని ఉపయోగించి వెంచర్లలో దిలావర్ ద్వారా వైర్లను కత్తిరించి వాటిని నలుగురు తరలించి సొమ్ము చేసుకుంటారని తెలిపారు. తరచూ జరుగుతున్న ఈ సంఘటనలపై

ఫిర్యాదులు అందడంతో సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్, షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో శంషాబాద్ సీసీఎస్ సీఐ పవన్ బృందం. ఎస్ఐ అవినాశ్, కానిస్టేబుళ్లు మహేందర్ కుమార్, నవీన్, సంజీవ,

షాద్ నగర్ సీఐ పి. విజయ్ కుమార్, డి వెంకటేశ్వర్లు. క్రైమ్ బృందం కేసు విచారణాధికారి ఎస్సై శరత్ కుమార్, కానిస్టేబుళ్లు మోహన్ కర్ణాకర్, జాకీర్, రాజు, రఫీలు కేసు చేధనలో పాల్గొన్నట్లు ఏసీపీ తెలిపారు. వీరికి కమిషర్ అవినాశ్ మహంతి ద్వారా రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



## తెలంగాణ టూరిజాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

- లండన్ పర్యటన లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో : తెలంగాణ టూరిజాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం అని అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే బృందం లండన్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యాటకులు రాష్ట్రంలోని అద్భుతమైన ప్రదేశాలు, చరిత్ర, వారసత్వ సంపద గురించి తెలుసుకునేలా తెలంగాణ పర్యాటక శాఖ ఈ వరల్డ్ ట్రావెల్ మార్కెట్లో స్టాల్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా దేశాల పర్యాటక మంత్రులు, విదేశీ ప్రతినిధులు, గ్లోబల్ టూరిజం బోర్డులు, హెూటల్ యజమానులు, ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ నిపుణులతో మంత్రి జూపల్లి కృష్ణారావు ,మరియు ఎమ్మెల్యేలుభేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో టూరిజం, హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడుల సాధ్యాసాధ్యాలపై చర్చించారు.




## వరి ధాన్యం కొనుగోలులో పీసీఎస్ఏపీ యాప్‌లో నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ ఆదేశాలు

వారధి న్యూస్, వనపర్తి: జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా, కొనుగోల్ల వివరాలను ప్రతి ఒక్కరూ పీసీఎస్ఏపీ యాప్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఈ ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎఫ్ఏక్యూ నిబంధనలు, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. గతంలో జరిగిన పొరపాట్లను పునరావృతం చేయకుండా, అన్ని పీపీసీ లు వేగంగా ప్రారంభించాలని, ప్రతి పీపీసీ వద్ద వివరణాత్మక బ్యానర్ ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని, సన్నాలు మరియు దొడ్డు వడ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతులు పీపీసీకి వడ్లు తెచ్చిన తర్వాత టోకెన్లు ఇచ్చి వాటి ఆధారంగా బరువు కొలిచే ఏర్పాట్లు చేయాలన్నారు. సన్నాల తేమ శాతం 14% మించకుండా, కచ్చితంగా చెక్ చేయాలని చెప్పారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత టాబ్ ఎంట్రీ చేసి, ట్రక్ షీట్ పూర్తి చేసి, ఒపీఎంఎస్‌లో ఎంట్రీ చేయాలని పేర్కొన్నారు. ప్రతి పీపీసీలో గన్నీ బ్యాగుల రిజిస్టర్, ట్రక్ లోడ్ రిజిస్టర్, రైతుల నగదుకు సంబంధించిన రిజిస్టర్ ఉంచాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీఓ ప్రసాద్ రావు, పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, పీఏసీస్ కేంద్రాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ అసిస్టెంట్ ఆకస్మిక మృతి



వారధి న్యూస్ మహబూబ్ నగర్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి(58) బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయనకు ఒక భార్య ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. భార్య కూతురుతో మహబూబ్నగర్ లోని రాజేంద్రనగర్ లో నివాసం ఉంటుండగా వీరి స్వస్థలం మహ్మదాబాద్ పక్కనే ఉన్న కంచనపల్లి గ్రామం. ప్రతిరోజు లాగే బుధవారం కూడా విధులకు హాజరుకాగా మధ్యాహ్నం 12 గం.లకు చెమటలు వస్తున్నాయనే అనుమానంతో దామరగిద్ద ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నారాయణపేటకు పంపించారు. నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. గతంలో ఉట్కూరు మండల కార్యాలయంలో 2019 నుంచి 2024 జూలై వరకు దాదాపు 5 సంవత్సరాలు సీనియర్ అసిస్టెంట్ గా ఆయన విధులు నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఊట్కూరు, దామరగిద్ద మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఏపీఓలు, ఇతర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు నారాయణపేట జిల్లా ఆస్పత్రి కి వచ్చి సంతాపం తెలియజేశారు.

# గెస్ట్ లెక్చరర్లకు న్యాయం జరిగేనా..?



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు వినతి పత్రం అందజేస్తున్న గెస్ట్ లెక్చరర్లు (ఫైల్)



ప్రొఫెసర్ కోదండ రామ్ కు తమ గోడును వెల్లబోసుకుంటున్న గెస్ట్ లెక్చరర్లు (ఫైల్ )

(మొదటిపేజీ తరువాయి)

గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లు (అతిథి అధ్యాపకులు) ఏళ్లుగా చాలిచాలనీ జీతాలతో కుటుంభాలను నెట్టుకొస్తున్నారు. జూనియర్ కాలేజీల్లో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్ట్ ( ప్రస్తుతం వీరు కూడా రెగ్యులరైజ్ చేయబడ్డారు) జూనియర్ లెక్చరర్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా వీరికి ఇచ్చేది మాత్రం అరకొర వేతనాలే. కాలేజీలో పూర్తి స్థాయిలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటూ తోటి లెక్చరర్ల మాదిరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేస్తూ విధులు నిర్వహించినా వీరికి నెలకు 72 పీరియడ్ల చొప్పున రూ.28వేల 800 జీతం మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ జీతం కూడా ఆయా జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండడం విశేషం. ఎందుకంటే గెస్ట్ లెక్చరర్లకు సెలవులు, పండుగలు, ఇతర కారణాల చేత కాలేజీలకు సెలవులు ఉన్నా వీరికి పూర్తి స్థాయి జీతం రాదు. అది కూడా విద్యాసంవత్సరం పూర్తిగా కాకుండా కేవలం ఏడు నుంచి ఎనిమిది నెలలు మాత్రమే గెస్ట్ లెక్చరర్ల సేవలను ఉపయోగించుకుంటూ శ్రమ దోపిడికి గురిచేస్తున్నారు. ఈ అరకొర జీతాలు సైత ప్రభుత్వం బడ్జెట్ కెటాయించినప్పుడు ఏడాదికి ఒక సారి తీరుబడిగా చెల్లిస్తూ వస్తున్నారు. గత విద్యాసంవత్సరం ఈ సంవత్సరం చెల్లించగా ఈ విద్యాసంవత్సరం జీతాలు ఇంతవరకు ఒక్క పైసా కూడా ఇవ్వక పోవడం గెస్ట్ లెక్చరర్ల శ్రమ దోపిడికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

## హైకోర్టు ఆదేశాలు బుట్టదాఖలు...

గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్లు సుమారు 11 ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నా ఏ ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదు. జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లను ఎంటీఎస్ (మినిమం టైం స్కేల్ ) లోకి కన్వర్ట్ చేయాలని గౌరవ హైకోర్టు ఉత్తర్వులున్నా నేటికీ వీరికి న్యాయం జరుగడం లేదు. గెస్ట్ లెక్చరర్లు తమను ఎంటీఎస్ లోకి మార్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, విద్యావేత్తలు, ఇలా కనపడిన ప్రతి ఒక్కరికి వినతి పత్రాలు ఇస్తూ ఇంటర్ బోర్డు చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదు. ఏకంగా ఈ విషయంపై సీఎంవో ఆఫీస్ నుండి సిఫారసు లెటర్లు, మంత్రుల సిఫారసు లెటర్లను మెన్షన్ చేస్తూ పరిశీలించాలని ఇంటర్ బోర్డ్ కు, ఉన్నత విద్యాశాఖ ఇప్పటికే రెండు మెమోలను పంపినా నేటికీ కదలిక లేకపోవడం గెస్ట్ లెక్చరర్ల దయనీయ స్థితికి అద్దం పడుతోంది. ఎన్నికల సమయంలో జోడో యాత్రలో రాహుల్ గాంధీ, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో గెస్ట్ లెక్చరర్లను "రెగ్యూలర్" చేస్తామని హామీనిచ్చినా కార్యరూపం దాల్చలేదు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే గెస్ట్ లెక్చరర్ల వేతనాల పెంపుతో పాటూ.. ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిపెస్టోలో వెల్లడించినా ఆ దిశగా ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దాదాపు 11 ఏండ్లుగా ప్రభుత్వ కాలేజీలలో గెస్ట్ లెక్చరర్ గా వెట్టిచాకిరి చేస్తున్నా "ఉద్యోగ భద్రత" లేదనే భయం తో పాటు 1392 రెగ్యులర్ జూనియర్ లెక్చరర్ల నియామకాలతో ఉన్న ఉద్యోగం కూడా పోతుందేమోననే టెన్షన్ తో గెస్ట్ లెక్చరర్ల ప్రాణాల మీదికి వస్తోంది. 1392 రెగ్యులర్ లెక్చరర్ల నియామకం జరిగినా సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేసైనా గెస్ట్ లెక్చరర్లను ఆదుకుంటామని పలు సందర్భాలలో ప్రభుత్వం తరపున మంత్రుల హామీ ఇచ్చినా అమలు కావడం లేదన్న బాధతో గెస్ట్ లెక్చరర్లు గుండెలు బాదుకుంటున్నారు. గెస్ట్ లెక్చరర్ల విషయంలో ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడంతో దాదాపు 2వేల మంది గెస్ట్ లెక్చరర్లు తీవ్ర మానసిక ఆందోళనకు గురవతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రులు, అధికారులు వెంటనే స్పందించి గెస్ట్ లెక్చరర్లకు "ఉద్యోగ భద్రత" కల్పించాలని వేడుకుంటున్నారు.

## మారని గెస్ట్ లెక్చరర్ల తలరాతలు...

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పరిపాలన చేసినా గెస్ట్ లెక్చరర్ల తలరాతలు మాత్రం మారడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమ ఎన్నికల లబ్ధి కోసం కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినా గెస్ట్ లెక్చరర్లను మాత్రం పట్టించుకోలేదు. వాస్తవానికి గెస్ట్ లెక్చరర్లు సైతం కాంట్రాక్ట్ లెక్చరర్ల మాదిరిగానే సమాన విద్యార్హతలతో త్రిమెన్ కమిటీ ద్వారా నియామకం కావడం గమనార్హం. పైగా ప్రతి ఏటా విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించడం, రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా పాఠాలు బోధించడం, ఇంటర్ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొనడం ఇలా అన్ని పనులను చేస్తూ ఇంటర్ విద్యాభివృద్ధికి తోడ్పాడునందిస్తున్నా గెస్ట్ లెక్చరర్ల కు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం అన్ని ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది.





## కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

### కంట్రోల్ రూమ్ నెంబర్ 9281103685

### అదనపు కలెక్టర్ నగేష్



**వారధి న్యూస్, మెదక్:** వానాకాలం (ఖరీఫ్)2024-25 వరి ధాన్యం కొనుగోలు, పర్యవేక్షణకు కలెక్టరేట్లో కంట్రోల్ రూంను అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించడానికి కొనుగోలు సమస్యలు ఎక్కడైనా ఏర్పడిన పక్షంలో కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసినట్లయితే రిజిస్టర్లో నమోదు చేసి, వెంటనే సమస్య నివృత్తి చేసి రైతులకు కొనుగోలు ఇబ్బంది లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని, సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం హరికృష్ణ, డిసిఎస్ఓ సురేష్ రెడ్డి పాల్గొన్నారు. సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ జిల్లాలో సమర్థవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే కొనసాగుతుందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మెదక్ జిల్లా చిల్పిచేడ్ మండలం గ్రామంలో క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించారు. సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. వెంట తహసిల్దార్ ముసాదిక్, డి ఎల్ పి ఓ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**వారధి న్యూస్,గండిపేట్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. హౌజ్ లిస్టింగ్ ప్రొగ్రామ్‌లో భాగంగా బుధవారం డోర్ టూ డోర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ ఉపకమీషనర్ రవికుమార్ ఆద్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నివాసం నుంచి ఈ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ సర్వే చేసిన ఇంటిని గుర్తించడం ఎలా అనే అనుమానం రాకుండా సర్వే చేసిన ఇంటిని ప్రత్యేకంగా గుర్తించాలని ఆయన అన్నారు. ప్రజలు కూడా తమ కుటుంబ వివరాలను వివరంగా సర్వే కోసం వచ్చిన సిబ్బందికి తెలపాలన్నా రు. కుటుంబంలోని ప్రతి సభ్యుడి వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు నవనీతా, ఎస్‌హెచ్‌జీ మెంబర్, సూపర్‌వైజర్ బాలనర్సింహ్మా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరకట్నం కేసులో ముగ్గురికి ఏడాది జైలు శిక్ష

### ఒక్కొక్కరికి పదివేల జరిమానా

**వారధిన్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:** అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన సంధ్య భాయ్ అను మహిళ ను అచ్చంపేట కు చెందిన నేనావత్ శివకుమార్ కు 2021లో ఇచ్చి వివాహం జరపగా, పెళ్లి అయిన కొద్ది రోజుల తర్వాత నుంచి సంధ్య బాయ్ ని శివకుమార్ అతని తల్లి రాజేశ్వరి అతని తమ్ముడు శ్రీకాంత్ ముగ్గురు కలిసి సంధ్య భాయి ని అదనపు కట్నం కోసం వేధించి ఇనుప రాడుతో కొట్టగా ఆమెకు బలమైన గాయాలు అయినవి అని ఫిర్యాదు రాగా 2022 లో కేసు అచ్చంపేట పోలీసులు నమోదు చేయడం జరిగినది. అట్టి కేసును నాగర్ కర్నూల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి సబితా విచారణ జరిపి సంధ్య బాయ్ ని అదనపు కట్నం కోసం వేధించి ఇనుప రాడుతో కొట్టిన ముగ్గురు వ్యక్తులు శివకుమార్ అతని తల్లి రాజేశ్వరి అతని తమ్ముడు శ్రీకాంత్ లకు బుధవారం ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగినదని పోలీసులు తెలిపారు.



## కన్నుల పండుగగా కురుమూర్తి స్వామి ఊరేగింపు

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** తెలంగాణ జిల్లాలోని రెండవ తిరుపతిగా పిలవబడే చిన్న చింతకుంట మండలంలో వెలసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి అలంకారం ఆత్మకూరు ఎస్ బి ఐ బ్యాంకు నుండి ఊరేగింపుగా భాజా భజంత్రీలు కోలాటాలుసన్నాయి వాయిద్యాలతో స్వామివారిని ఘనంగా ఊరేగిస్తూ కొత్తపల్లి దుప్పల్లి నుండి అమ్మాపురం గ్రామం చేరుకొని సంస్థానా ఆది సు లు రాజ సోంభోపాల్ గారి నివాసంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించి అక్కడ నుండి పోలీస్ బందోబస్తు మధ్య స్వామి వారినీ అలంకరించి గర్భగుడికి చేర్చారు ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు అధికారులు భక్తుల మధ్య స్వామి వారి ఆభరణాలను భక్తుల సమక్షంలో స్వామివారికి ఆభరణాలు ధరింప చేశారు ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# 30 ఏళ్లు దాటిన వారికి మధుమేహ పరీక్షలు, గర్భిణీల ఆన్లైన్ నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వారధి న్యూస్, వనపర్తి : జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ ఉచిత మధుమేహ పరీక్షలు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, గర్భిణీల ఆన్లైన్ నమోదు వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన వైద్య శాఖ సమీక్ష సమావేశంలో ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మధుమేహ పరీక్షలను మరిన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విస్తరించి, పేద-ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికి మధుమేహ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. గ్లూకో మీటర్ ద్వారా పాజిటివ్ వచ్చిన వ్యక్తుల రక్త నమూనాలను సేకరించి పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీలకు సంబంధించి ఆన్లైన్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే గర్భిణుల వివరాలు సేకరించాలని సూచించారు. గర్భిణులకు ఏ.ఎన్.సి చెకప్ ద్వారా మొదటి నుండి నాల్గవ ట్రైమెస్టర్ వరకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని లేబర్ వార్డుల్లో ఎయిర్ కండిషన్, గీజర్ వంటి అన్ని సదుపాయాలు కల్పించడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచాలని చెప్పారు. అక్టోబర్ మాసంలో జిల్లా వ్యాప్తంగా 713 ప్రసవాల్లో 491 ప్రభుత్వ ఆసుపత్రుల్లో, 222 ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగినట్లు గణాంకాలు వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక శాతం సిజేరియన్ నిర్వహించినట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిబంధనలకు విరుద్ధంగా గడువు దాటిన తర్వాత గర్భ విచ్ఛితి చేసే ఆసుపత్రులపై ఆడిట్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ (ఆభా) నమోదు వేగవంతం చేయాలని, స్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పర్యవేక్షణలో ప్రోటోకాల్ ప్రకారం సేవలు అందించాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా నిర్వహించి, వ్యాధి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా. జయ చంద్ర మోహన్, సహాయ అధికారి డా. బి. శ్రీనివాస్, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై నిర్లక్ష్యం ఎందుకో

## మున్సిపల్ పాలక వర్గం

వారధి న్యూస్, పెబ్బేరు: పెబ్బేరు మున్సిపాలిటీ లో జరిగే అభివృద్ధి పనులలో భాగంగా రోడ్డు విస్తీర్ణంలో కోల్పోయిన వారితో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేసిన సమీక్ష సమావేశంలో మున్సిపాలిటీ అధికారులు గాని ప్రజాప్రతినిధులు లేకుండా రోడ్డు వెడల్పులో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులతో సమీక్ష సమావేశం నిర్వహించడం ఏమిటని పెబ్బేరు మున్సిపాలిటీ పాలకవర్గం సభ్యులు బుధవారం పుర పాలక సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు విమర్శించారు. సుభాష్ చౌరస్తా నుండి పిజెపి ఎన్టీఆర్ కెనాల వరకు రోడ్డుకు ఇరు వైపుల ఇల్లు కోల్పోయిన వారిని తో సమీక్ష సమావేశం నిర్వహించేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు లేకుండా చేయటం ప్రజలను మభ్యపెట్టడానికి ఎంఎల్ఏ చూస్తున్నారని వారు అన్నారు. అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరైనవి. కానీ రోడ్డుకు ఇరు వైపుల ఉన్న ఇండ్లను తొలగించడంలో ఆలస్యం కావడం అంతలోనే ప్రభుత్వం మారడంతో పనులు ఆగిపోవడం జరిగిందని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు ముందుకు కానివ్వకుండా అడ్డంకులు బడుతున్నాయని వారు విమర్శించారు. విద్యుత్ స్తంభాల మార్పుడానికి నిధులు కేటాయించడం జరిగినది కానీ పనులు మాత్రం అధికారులు దృష్టి పెట్టడం లేదని తెలిపారు. డ్రైనేజీలకు నిధులు మంజూరై టెండర్లు జరిగి అగ్రిమెంట్లు అయినా కూడా పనులు ప్రారంభించడం లేదని వారు అన్నారు.

**ప్రతిపక్షమనే ఎంఎల్ఏ నిర్లక్ష్యం**

పెబ్బేరు మున్సిపాలిటీ పాలక వర్గం ప్రతి పక్షం కాబట్టి ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహిస్తున్నారని మున్సిపల్ పాలక వర్గ సభ్యులు ఆరోపించారు. అభివృద్ధిలో ప్రతిపక్షం, అధికారపక్షం అని తేడాలు ఉండకూడదని వారు అన్నారు. బ్రతకత హాయంలో జరిగిన పనులను పూర్తి చేయడానికి చేయాలని వారు అన్నారు. రోడ్డు విస్తీర్ణ అభివృద్ధిలో ఎంతో చేశాం. పెబ్బేరు చౌరస్తా నుండి రోడ్డుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను తొలగించడానికి ఇంటి యజమానులతో మాట్లాడి వారితో స్వచ్ఛందంగా తొలగించడం జరిగిందని అన్నారు. రోడ్డు విస్తీర్ణంలో దాదాపు 160 ఇండ్లు ఉండగా దానిలో దాదాపు 150 లను స్వచ్ఛందంగా ఇంటి యజమానులు తొలగించుకున్నారని తెలిపారు. మిగిలిన ఉన్న ఇండ్ల ను



తొలగించకుండా కాంగ్రెస్ వారే అడ్డు పడ్డారు ఇది కాంగ్రెస్ పార్టీకి తెలవదా అని వారు ప్రశ్నించారు. రోడ్డు విస్తీర్ణంలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు చూపించడానికి పాలకవర్గం సిద్ధంగా ఉందని అన్నారు. వారికి కావాల్సిన స్థలాల కోసం సర్వేనెంబర్ 12 లో కానీ పెబ్బేరులోని ప్రభుత్వ స్థలాలలో కానీ ఇరిగేషన్ స్థలంలో గాని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

**ఎమ్మెల్యే మెగా రెడ్డి కృషి ఎంతో అవసరం**

పెబ్బేర్ లోని ఇండ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాన్ని చూపించడంలో ఎమ్మెల్యే కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నుండి స్థలసేకరణ చేసి అనుమతులు తీసుకొచ్చి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రేస్వామి, కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, మేకల సుమతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలి

**● జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



వారధి న్యూస్, సూర్యాపేట: ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీలోని 16వ వార్డు 100ఫీట్ రోడ్ వద్ద జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు పోవద్దని, వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒక్క ఇంటిని కూడా వదలకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 16 వార్డు నందు 7 బ్లాకు లు 1130 గృహాలు,8 మంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్, స్పెషల్ అధికారులు నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. 6 తేదీ నుండి 7వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తారని, తదుపరి 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటిని కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. 8 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, సమాచారం లో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నిటికీ ఉపయేగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 23 మండల ,మున్సిపాలిటీలు కలిపి మొత్తం 3, 57,071 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 2601 మంది ఎన్యుమరెటర్స్, 263 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా, ప్రత్యేక అధికారులు,సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు డేటా ఏంట్రి చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి డేటా ఎంట్రీ సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డేటా ఏంట్రి జరిగినప్పుడు ఎన్యుమరెటర్స్ తప్పక ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని, ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు ,మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ ప్రసిద్ధు, ఎన్యుమరెటర్ నాగమణి, గౌస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మొబైల్ ఫోన్ల రికవరీ ఇక సులభం

**● జిల్లా ఎస్పీ డి జానకి ఐపిఎస్**

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు 112 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఈ రోజు జిల్లా పోలీస్ కవాతు మైదానము నందు వాటిని సంబంధిత యజమానులకు తిరిగి అప్పగించడం జరిగింది. పోర్టల్ అనేది ప్రజలకు వారి మొబైల్ ఫోన్లు తప్పిపోయిన లేదా దొంగిలించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసులకు తెలియజేసి, వాటిని తిరిగి పొందేందుకు సహాయపడుతుంది. పోర్టల్లో ఎంటర్ చేసిన ఫోన్ వివరాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్వర్క్లలో ఉపయోగించగలగకుండా బ్లాక్ చేస్తుంది, దీంతో ఆ ఫోన్ వాడటం కష్టమవుతుంది. ఈ విధానం వల్ల చోరీలు తగ్గే అవకాశం ఉంది, మరియు ఫోన్లు తిరిగి పొందడం సులభమవుతోంది. దీనివల్ల ప్రజలు తమ విలువైన డేటా, వ్యక్తిగత సమాచారం తిరిగి పొందగలుగుతారు. ముఖ్యంగా తక్కువ ఆదాయం కలిగిన ప్రజలకు ఇది ఎంతో సహాయ పడింది, ఎందుకంటే కొన్ని సందర్భాల్లో మొబైల్ ఫోన్లు వారి ముఖ్యమైన ఆధారాలు అవుతాయి. ప్రజలందరూ మొబైల్ ఫోన్ కోల్పోయినప్పుడు పోర్టల్లో కంప్లైంట్ రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్లో ఫోన్ ఐఎంఈఐ నంబర్ నమోదు చేయడం ద్వారా దొంగిలించిన ఫోన్ గుర్తించడం సులభమవుతుందని వివరించారు.

**ప్రజల నుంచి స్పందన :**

ఫోన్ యజమానులు తమ ఫోన్లు తిరిగి పొందినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రెస్ మీట్లో పాల్గొన్న వారు, పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, తమ జీవితాలలో ఈ సాయాన్ని చాలా విలువైనదిగా అభివర్ణించారు.



# జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



వారధి న్యూస్, వనపర్తి : జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, రైస్ మిల్లర్లు నిబంధనల అంగీకార పత్రం ఇస్తే ధాన్యం కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి కలెక్టర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు గ్యారంటీలకు వారం గడువు ఉంటుందని, ప్రస్తుతానికి అండర్టేకింగ్ పత్రం ఇస్తే ధాన్యం కేటాయిస్తామని వెల్లడించారు. పెండింగ్ ఉన్న సీఎంఆర్ అప్పగింత విషయంలో నవంబర్ చివరి నాటికి ప్రభుత్వం గడువు పొడిగించిందని, ఎఫ్ సీ ఐకి వేగంగా బియ్యం అప్పగించాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిఎం ఇర్ఫాన్, సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**● 10 న బహిరంగ సభను జయప్రదం చేయండి**
**● సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్**




వారధి న్యూస్, వీపనగండ్ల : సిపిఎం వీపనగండ్ల మండల సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10,11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పదో తేదీన బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే హాజరవుతారు. అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ సాగర్ హాజరవుతున్నారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని. కృష్ణానది తీరాన ఉన్న లిఫ్టులను పునరుద్ధరించాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, జూరాల చివరి ఆయకట్టు చిన్నంబాయి మండలానికి సాగులూరి అందించాలని వారు డిమాండ్ చేశారు. సింగోటం-గోపాల్ దిన్నె లింకు కెనాల్ భూ నిర్వాసితులను ఆదుకోవాలని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా డబ్బులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పింఛన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో రైతులు, కూలీలు, కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎం నాగిరెడ్డి, బాలస్వామి, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల నాయకులు మహబూబ్ పాషా, ఆర్ మౌలాలి సర్పంచ్, రవి ప్రసాద్, సిహెచ్ వెంకటయ్య,ఆశన్న, వి కృష్ణయ్య,బాల గౌడ్, ఖాజా హుస్సేన్, నిరంజన్, లక్ష్మణ్, ఆది,రాముడు,నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత వివరాలు ఎవరితో పంచుకోవద్దు

**● జిల్లా ఎస్పీ డి జానకి ఐపిఎస్**



వారధి న్యూస్ మహబూబ్ నగర్ : జిల్లా పోలీస్ కవాతు మైదానంలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపిఎస్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా సైబర్ మోసాల విస్తరణ, వాటి ప్రభావాలు, మరియు ఈ మోసాల నుండి రక్షించుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై సీనియర్ సిటిజన్స్ లో అవగాహన పెంచారు. సీనియర్ సిటిజన్స్ సైబర్ మోసాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో, ప్రధానంగా ఫోన్ కాల్స్, మెసేజ్లు, ఇమెయిల్స్ ద్వారా జరిగే మోసాలు, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు గురించి వివరించారు. అలాగే, బ్యాంక్ అకౌంట్ మోసాలు, పిన్స్ మరియు పాస్వర్డ్లు ఇతరులతో పంచుకోవడం వల్ల వచ్చే హానికారక పరిణామాలను తెలియజేశారు. ముఖ్యంగా, సీనియర్ సిటిజన్స్ కోసం రూపొందించిన ప్రత్యేక చిట్కాలు మరియు జాగ్రత్తలు ఈ అవేర్నెస్ కార్యక్రమంలో తెలియజేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంస్థల నుండి సమాచారాన్ని ఇవ్వాలనుకుంటే, ముందుగా పోలీస్ అధికారులను సంప్రదించి నిజస్వరూపాన్ని తెలుసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి సుదర్శన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, డి సి ఆర్ బి డి ఎస్ పి రమణా రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గోపాల్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఏజాజ్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ల్యూసిడా చేతి రాత రైటింగ్ శిక్షణకు విశేష స్పందన



వారధి న్యూస్, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ జగద్గిరి గుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో మంగళ వారం జీతెందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉచిత చేతి రాత శిక్షణకు విశేష స్పందన లభించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు నేర్చున్న మెలుకువలతో మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు. శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయనీ, ఉపాద్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## ఉపాధ్యక్ష అభ్యర్థి వాన్స్
# తెలుగు సంతతి అల్లుడు

- భార్య ఉష తెలుగు సంతతి మహిళ
- ఉషా చిలుకూరికి విశాఖ వాసులతో బంధుత్వం
- ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస

**విశాఖపట్టణం, నవంబర్ 6 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఇక రిపబ్లికన్ పార్టీ తమ ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్‌ను ప్రకటించిన విషయం విదితమే. తాజాగా విజయోత్సవ ప్రసంగంలో ట్రంప్ ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు కూడా. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు. ఆయన భార్య ఉష తెలుగు సంతతికి చెందిన వారు. ఉషా చిలుకూరి విశాఖపట్నం వాసులకు బంధువు అవుతారు. నిరుటి వరకు విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ మనుమరాలు ఉషా చిలుకూరి. దీనితో ఆంధ్ర అల్లుడు అమెరికా ఉపాధ్యక్షుడు కానున్నారు. 90 ఏళ్ల వయస్సులోను విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస అవుతారు. తెలుగు ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి కొన్ని సంవత్సరాల క్రితం కాలం చేశారు. సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తే ఉషా చిలుకూరి. ఉష తల్లిదండ్రులు ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని, ఆమె అక్కడే పుట్టి పెరిగిన నేపథ్యంలో అంతగా పరిచయం లేదని శాంతమ్మ తెలిపారు. వాన్స్ అభ్యర్థి త్వం, తమ బంధుత్వం గురించి తెలిసిన తరువాత పలువురు ఫోన్ చేసి అభినం దించినట్లు శాంతమ్మ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన భార్య ఉషా చిలుకూరి పేరు ఇప్పు డు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.

## ఎన్నికల్లో ఇండియన్
# అమెరికన్ల జోరు

### ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నిక

**వాషింగ్టన్, నవంబర్ 6 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాల్లో ఇండియన్ అమెరికన్లు జోరు చూపించారు. ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఖ్య ఐదుగాఉండేది. శ్రీ తానేదార్, రాజా కృష్ణ మూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి విజయం దక్కించుకున్నారు. వారితో పాటు న్యాయవాది అయిన సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ తరఫున గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మైక్ క్లాన్సీపై విజయం సాధించారు. ఈ సరికొత్త విజయంతో సమోసా కాకస్ అంటే ప్రతినిధుల సభ, సెనెట్‌కు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్‌లో సభ్యుల సంఖ్య ఆరుకు చేరింది. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి డాక్టర్ అమిబెరా మరోసారి బరిలో నిలిచి, ఏడోసారి విజయం సాధించారు. 59 ఏళ్ల అమి 2013 నుంచి ఈ స్థానంలో విజయం సాధిస్తున్నారు. ఇక భారత సంతతికి చెందిన మరో నేత రాజా కృష్ణమూర్తి హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో విజయం సాధించారు. ఇల్లినోయీ 8వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి ఆయన డెమోక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రత్యర్థి మార్క్ రిక్‌ను ఓడించారు. 2016లో తొలిసారి ఆయన అక్కడినుంచి ప్రతినిధుల సభకు వెళ్లారు. వాషింగ్టన్ రాష్ట్రంలోని 7వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి ప్రమీలా జయ-పాల్ గెలుపొందారు. 2017 నుంచి ఆమె ఈ స్థానాన్ని నిలబెట్టుకొంటూ వస్తున్నారు. 59 ఏళ్ల ఆమె డెమోక్రటిక్ పార్టీలో శక్తిమంతమైన నేతగా ఇప్పటికే ఎదిగారు. కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి రో ఖన్నా పోటీలో నిలిచారు. 2016 నుంచి కొనసాగుతోన్న ఆయన విజయాల పరంపర ఈసారి కొనసాగింది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అనితా చెన్‌పై విజయం సాధించారు. మిషిగన్‌లోని 13వ కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా శ్రీ తానేదార్ పోటీ పడ్డారు. ఆయనకు ఇది వరుసగా రెండో విజయం. ఇల్లినోయీ, కాలిఫోర్నియా, మిషిగన్ మూడూ డెమోక్రాట్లకు పట్టున్న రాష్ట్రాలే. అరిజోనా స్టేట్ అసెంబ్లీలో వరుసగా 2018, 20, 22ల్లో విజయం సాధించిన డాక్టర్ అమిష్ షా ఈసారి ప్రతినిధుల సభ బరిలోకి దిగారు. అరిజోనా తొలి కాంగ్రెషనల్ డిస్టిక్ట్ నుంచి స్వల్ప ఆధిక్యంలో ఉన్నారు.

# ట్రంప్ 2.0



## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ జయభేరి
# చారిత్రక విజయం

అమెరికా : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ (270)ను దాటి 292 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం ఎగురవేశారు. ఇంకా రెండు రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఆయనకు ఇంకా దాదాపు 17కు పైగా ఎలక్టోరల్ ఓట్లు దక్కే అవకాశం ఉంది. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లోని జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. దీంతో పాటు మరో మూడు స్వింగ్ స్టేట్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం.. ట్రంప్ 292 ఎలక్టోరల్ ఓట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన జార్జియా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, కాన్సస్, అయోవా, మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా, అలబామా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహో, విస్కాన్సిన్ రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. మరోవైపు అత్యంత కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లో జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, మిషిగన్ రిపబ్లికన్ల వశమయ్యాయి. నెవడా, ఆరిజోనాలోనూ ట్రంప్ ముందంజలో దూసుకెళ్తున్నారు. ఇక, అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 226 ఎలక్టోరల్ సీట్లను కైవసం చేసుకున్నారు. కాలిఫోర్నియా, ఓరెగన్, వాషింగ్టన్, న్యూ మెక్సికో, వర్జీనియా, ఇల్లినోయీ, న్యూజెర్సీ, మేరీల్యాండ్, వెర్మాంట్, న్యూయార్క్, కనెక్టికట్, డెలవేర్, మసాచుసెట్స్, రోడ్ ఐల్యాండ్, కొలరాడో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్, మిన్నెసోటా, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా, మైన్‌లను సొంతం చేసుకున్నారు. 2016లో హిల్లరి క్లింటన్‌ను ఓడించి విజయం సాధించిన ట్రంప్.. 2020లో డెమోక్రటిక్ అభ్యర్థి జో బైడెన్ చేతిలో పరాజయం పాలయ్యారు. తాజాగా కమలా హ్యారిస్‌ను ఓడించి డొనాల్డ్ ట్రంప్ చరిత్ర సృష్టించారు. మీడియా సంస్థల అంచనాల నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ తన విజయ సందేశాన్ని ఇవ్వగా.. కమలా హ్యారిస్ మాత్రం ఇంకా ఓటమి అంగీకరించలేదు. వాస్తవానికి అమెరికాలో సాయంత్రం ఆమె ప్రసంగించాల్సింది. కానీ, ఫలితాలు ఊహించని రీతిలో వెలువడుతుండటంతో కమల హ్యారిస్ కార్యక్రమం రద్దయింది. ఇది అపూర్వ విజయమని, అమెరికా ప్రజలు దేశం కోసం తీసుకున్న నిర్ణయమని ట్రంప్ తన విజయంపై స్పందించారు. దేశ ప్రజల ప్రయోజనాల కోసం ప్రతి క్షణం పని చేస్తానని చెప్పారు. ఇప్పటి వరకు వచ్చిన ఫలితాలన్నీ మీడియా సంస్థల ప్రొజెక్షన్స్ మాత్రమే. అధికారిక ఫలితాలు లెక్కించడానికి మరికొన్ని రోజుల సమయం పడుతుంది. కొన్ని స్వింగ్ స్టేట్‌లలో ఆబ్జెంటీ ఓట్లతో లెక్కింపు ప్రక్రియ జాప్యం కావొచ్చు. ఎన్నికల సర్టిఫై ప్రక్రియ డిసెంబర్ 17లోగా ముగియవచ్చు. జనవరి 20వ తేదీన అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం చేయనున్నారు. యూఎస్ కాపిటల్‌లో అమెరికా బాధ్యతలు తీసుకుంటారు. 27 రాష్ట్రాల్లో డొనాల్డ్ ట్రంప్ దాదాపుగా గెలిచేశారు. అలబామా, ఆర్కన్సాస్, ఫ్లోరిడా, జార్జియా, ఇదాహో, అయోవా, ఇండియానా, కన్సాస్, కెంటకీ, లూసియానా, మిస్సిసిప్పి, మిస్సోరీ, మోంటానా, నార్త్ డకోటా, నెబ్రాస్కా, నార్త్ కరోలినా, ఒహాయో, ఓక్లహామా, పెన్సిల్వేనియా, దక్షిణ కరోలినా, సౌత్ డకోటా, టెనెస్సీ, టెక్సాస్, యూటా, వెస్ట్ వర్జీనియా, వ్యోమింగ్, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో ట్రంప్ విజయం సాధించారు. కమలా హ్యారిస్ 18 రాష్ట్రాల్లో ముందంజలో నిలిచారు. కాలిఫోర్నియా, కొలరాడో, కనెక్టికట్, డెలవేర్, హవాయి, ఇలినాయిస్, మేరిలాండ్, మిన్నెసోటా, మసాచుసెట్స్, న్యూ హాంప్‌షైర్, న్యూ జెర్సీ, న్యూ మెక్సికో, న్యూయార్క్, ఓరెగాన్, రోడ్ ఐలాండ్, వెర్మాంట్, వర్జీనియా, వాషింగ్టనలలో డెమోక్రటిక్ అభ్యర్థి హ్యారిస్ విజయం సాధించారు. కాగా, నెవాడా, మిషిగన్, మైన్, ఆరిజోనా, అలస్కా రాష్ట్రాల్లో ఇంకా విజయం ఇద్దరి మధ్య దోబూచులాడుతున్నది. కానీ, ట్రంప్ ఎలక్టోరల్ ఓట్లు మ్యాజిక్ మార్క్‌ను దాటడంతో విజయాన్ని మీడియా సంస్థలు ఖరారు చేశాయి.

## ట్రంప్‌పై క్రిమినల్ కేసుల సంగతేంటి?

అమెరికా అధ్యక్ష ఎన్నికలలో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో, ఆయనపై ఉన్న తీవ్రస్థాయి క్రిమినల్ కేసులను ఎలా ఎదుర్కొంటారనే విషయంపై ఆసక్తి నెలకొంది. అయితే, ట్రంప్ అనేక కేసులతో పాటు ఓ కేసు వ్యవహారంలో అరెస్ట్ కూడా అయ్యారు. కోర్టు దోషిగా తేల్చింది. ఈ నేపథ్యంలోనే అమెరికాకు 47వ అధ్యక్షుడిగా మళ్లీ ట్రంప్ గెలిచారు. ఓవల్ ఆఫీస్‌కు తిరిగి వెళ్లడం ట్రంప్‌నకు అధ్యక్షుడిగా అధికారాన్ని కల్పిస్తుంది. ఆ హోదాలో ఉన్నప్పుడు ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ పొందవచ్చు. కానీ, డొనాల్డ్ ట్రంప్ మరే మాజీ అధ్యక్షుడూ ఎదుర్కొనని అత్యంత తీవ్రమైన, చట్టపరమైన కేసులను ఎదుర్కొంటున్నారు. గతేడాది ట్రంప్ ఫెడరల్, స్టేట్ కోర్టులలో నాలుగు ప్రధాన కేసులను ఎదుర్కొన్నారు. అయితే ఆయన మళ్లీ అమెరికా అధ్యక్షుడిగా గెలవడంతో కేసుల వ్యవహారం చాలావరకు ముందుకు సాగకపోవచ్చు. లేదా ఆయన తన పదవి నుంచి దిగేవరకు స్తబ్దుగా మారవచ్చని తెలుస్తోంది. హష్ మనీ కేసుకు సంబంధించి న్యూయార్క్ కోర్టు నవంబర్ 26న శిక్షను తేల్చనుంది. అధ్యక్షుడిగా ఖరారవడంతో దీనిపై అందరికీ ఆసక్తి పెరిగింది. ఈ కేసు వ్యవహారంలో ట్రంప్ తరపు న్యాయవాదులు వాయిదా కోసం ప్రయత్నించవచ్చని సమాచారం. ట్రంప్ వచ్చే ఏడాది జనవరిలో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారు. ఈలోపు పరిణామాలు ఎలా మారుతాయనే అంశం చర్చనీయాంశమవుతోంది.

## ఓటమిని అంగీకరించని కమలా హారిస్



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ మాత్రం ఇప్పటికి ఓటమిని అంగీకరించలేదు. రానున్న రోజుల్లో సైతం కమలా హారిస్ అమెరికా పాలిటిక్స్‌లో కీలక పాత్ర పోషించనున్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలిచినట్లు వైస్ ప్రెసిడెంట్ ప్రకటించాల్సి ఉంది. అమెరికా రాజ్యాంగం ప్రకారం ఉపాధ్యక్షుడు సెనేట్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహించడంతో పాటు అధ్యక్ష ఎన్నికల్లో వేసిన ఎలక్టోరల్ బ్యాలెట్లను స్వీకరించడం, లెక్కించడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారు. ఉపాధ్యక్షుడు బుధవారం రాత్రి ఇవ్వాల్సిన స్పీచ్‌ను క్యాన్సిల్ చేసుకున్నారు. ఇంకా ఓట్లను లెక్కించాల్సి ఉందని ప్రకటించారు. ఇంకా కొన్ని రాష్ట్రాలలో ఫలితాలు వెలువడలేదని సెడ్రిక్ రిచ్‌మండ్ అన్నారు. రాత్రంతా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని.. ప్రతి ఒక్క ఓటును లెక్కిస్తామని స్పష్టం చేశారు. అందుకే ఈ రోజు తను మాట్లాడటం లేదని.. రేపు ఆమె ఫలితాన్ని వెల్లడిస్తారని తెలిపారు. ట్రంప్ మాత్రం తన విజయం సందర్భంగా ఇచ్చిన స్పీచ్ లో మాట్లాడుతూ.. అమెరికాకు స్వర్ణయుగం వచ్చిందని అభివర్ణించారు. అమెరికాను మళ్లీ గొప్పగా చేసేందుకు ఇదో అద్భుతమైన అవకాశమని ట్రంప్ అన్నారు.

# మహిళలకు కలిసిరాని అధ్యక్ష పీఠం

- రెండున్నర శతాబ్దాల్లో అందని ద్రాక్ష
- హిల్లరీ క్లింటన్, కమలా హారిస్‌లకు దక్కని ఊరట



**వాషింగ్టన్, నవంబర్ 6 :** అమెరికా అధ్యక్ష పదవికి మహిళా అధినేతను ఎన్నుకోవాలన్న ప్రయత్నం ఫలించడం లేదు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మహిళలు పోటీ చేసేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. కొందరు అభ్యర్థిత్వానికి పోటీ పడి ఓడిపోగా.. మరికొందరు మాత్రం అధ్యక్ష బరిలో నిలిచి పరాజయం పొందారు. 248 ఏళ్ల ఆ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇప్పటి వరకూ 'వుమెన్ ప్రెసిడెంట్' పాలన లేదు. ఈ అగ్ర పీఠం కోసం కొందరు మహిళలు పోటీ పడినప్పటికీ.. విజయ తీరాలకు చేరుకోలేక పోయారు. తాజాగా భారత సంతతి వ్యక్తి కమలా హారిస్ కూడా డొనాల్డ్ ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ అధ్యక్షపీఠానికి దూరంగానే ఉండిపోయారు. సర్వేలన్నీ కమలవైపు మొగ్గుచూపినా ట్రంప్ విజయం సాధించారు. సింగపూర్, ఫిన్లాండ్ సహా అనేక దేశాల్లో మహిళలే సారథులు ఉండి దేశాన్ని నడిపిస్తున్నారు. కానీ, అమెరికాలో మాత్రం మహిళలు ఓటు హక్కు పొందేందుకే అనేక ఏళ్లు వేచిచూడాల్సి వచ్చింది. 1920లో అమెరికా మహిళలకు ఓటు హక్కు లభించినప్పటికీ.. అది కొందరికే పరిమితమైంది. ఏళ్ల పోరాటం అనంతరం చివరకు 1960ల్లో అన్ని వర్గాల మహిళలకు అమెరికాలో ఓటు హక్కు దక్కింది. ఈ క్రమంలో రాజకీయ చైతన్యం పొందిన వారు.. చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ అధ్యక్ష పీఠానికి మాత్రం దగ్గర కాలేకపోతున్నారు. గతంలో మార్గరేట్ చేస్ స్మిత్, షెల్లీ చిసమ్ అధ్యక్ష అభ్యర్థిత్వాని కి పోటీ పడ్డారు. ఇక హిల్లరీ క్లింటన్, కమలా హారిస్ ఎన్నికల వరకూ చేరుకొని ఓటమి చవిచూశారు. 2016లో హిల్లరీ క్లింటన్ అధ్యక్ష పీఠానికి దరిదాపుల్లోకి వచ్చినట్లే వచ్చి ఓడిపోయారు. అప్పటి ఎన్నికల్లో ట్రంప్ కంటే 30 లక్షల ఎక్కువ ఓట్లు సంపాదించారు. కానీ కీలకమైన ఎలక్టోరల్ కాలేజీలో మాత్రం ఆయన కంటే వెనుకబడిపోయారు. తాజాగా కమలా హారిస్‌కు ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చారు. అయినప్పటికీ పాపులర్, ఎలక్టోరల్ ఓట్లలో వెనుకబడిపోయిన కమల.. అధ్యక్ష పీఠాన్ని చేరుకోలేక పోయారు. ఈ క్రమంలో గతంలో అధ్యక్ష పీఠం కోసం ప్రయత్నించిన మహిళా నేతలను పరిశీలిస్తే.. 1964లో తొలిసారి మార్గరేట్ చేస్ స్మిత్ అనే మహిళ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడ్డారు. కానీ అభ్యర్థిత్వమే దక్కలేదు. ఆమే అధ్యక్ష పీఠానికి తొలి పోటీదారుగా నిలిచారు. 1968లో... షెల్లీ చిసమ్ తొలి నల్లజాతి మహిళా సెనెటర్‌గా ఎన్నికయ్యారు. 1972లో ఆమె డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. కానీ ఆమెకూ చుక్కెదురే అయింది. 1980లనాటికి అమెరికాలో ఫెమినిజం ఊపందుకుంది. ఫలితంగా 1984లో తొలిసారిగా... డెమోక్రాటిక్ పార్టీ తరఫున గెరాల్డిన్ ఫెరారో... అధ్యక్ష అభ్యర్థిగా నిలిచారు. కానీ ఓడిపోయారు. కానీ మహిళల తరఫున అడుగైతే ముందుకు పడింది. 2008లో.. హిల్లరీ క్లింటన్ డెమోక్రాటిక్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కానీ పార్టీ అభ్యర్థిత్వం సంపాదించుకోలేకపోయారు. 2016లో పోటీ చేసి ఓటమి చవిచూశారు. తాజాగా అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన కమలా హారిస్.. చివరకు పరాజయం పాలవడంతో అధ్యక్ష పీఠాన్ని చేరుకోలేకపోయారు. మొత్తంగా ఇన్నేళ్లచరిత్రలో ఒక్కసారి కూఆ మహిళలు అధ్యక్షుఉగా ఎన్నిక కలేదు. శ్రీలంక,భారత్, పాక్, బంగ్లాలో మహిళలుఉన్నత పదవుల్లో రాణించారు.

# ఆరోగ్యకర శిశువులే రేపటి పౌరులు

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశు ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన "శిశు సంరక్షణ దినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే"ను ప్రతి ఏట 07 నవంబర్‌న ప్రపంచవ్యాప్తంగా పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో నేటికీ నవజాత శిశు మరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది. నవజాత శిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగనిరోధకశక్తి పెంచడం, సరైన సమయాల్లో టీకాలు ఇప్పించడం, పోషకాహారాన్ని అందించడం, ఇంటి పరిసరాల్లో పారిశుద్ధ్యం పాటించడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశు సంరక్షణ దినం పాటించడం జరుగుతోంది. ఈ ఏడాది శిశు సంరక్షణ దినం-2024 థీమ్‌గా "మన భవిష్యత్తును రక్షించుకుందాం (ప్రొటెక్టింగ్ అవర్ ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకున్నారు. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల భద్రత, క్రమ పద్ధతిలో పెంపకం, నవజాత శిశు హక్కులను కాపాడడం, అన్ని రకాల్కైన టీకాలను సరైన సమయాల్లో అందించడం, సమాజ బాధ్యతగా గుర్తించడం, తల్లితండ్రులకు సరైన అవగాహన కల్పించడం లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలి. తల్లితండ్రులు ఆదర్శ జీవన విధానాలను పాటించడం, పిల్లల నిద్రను నియంత్రించడం, సమయానుకూలంగా పాలు పట్టించడం, చిన్నారుల భౌతిక క్రియలకు లేదా ఆటలకు ఆస్కారం ఇవ్వడం, పోషకాహారం అందించడం, వైద్యుల సలహాలను క్రమం తప్పకుండా తీసుకొని పాటించడం లాంటి టిప్స్ పాటిస్తే నేటి శిశువులు రేపటి ఆరోగ్యకర తరంగా మారతారని నమ్మాలి. తల్లి గర్భంలోంచి పేగుబంధాన్ని తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధ పడితే ఏ తల్లితండ్రులు భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95 శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5 కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షల వరకు మరణించడం కడు విచారకరం. మన దేశంలో నేటికీ అధిక మొత్తంలో శిశు జననాలు ఇంట్లో



లేదా సరైన వసతులు లేని ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమయాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. అత్యాధునిక వైద్య ఆరోగ్య పరిజ్ఞానం ఉన్న నేటి డిజిటల్ యుగంలో శిశు మరణాలు ప్రభుత్వాలకే కాకుండా మానవాళికి కూడా సిగ్గు చేటు. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లితండ్రుల ప్రధాన కర్తవ్యం. భారత్‌లో శిశు మరణాల రేటు(ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకు తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్‌లతో కలిసి "నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్" ప్రతి ఏట నవంబర్ 15-21 వరకు వారోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు. తల్లి ఆరోగ్య ప్రభావం పిల్లలపై ప్రత్యక్షంగా పడుతుంది. తల్లులు సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా జాగ్రత్త పడడం, పిల్లల్లో టీకాలతో రోగనిరోధకశక్తిని పెంచడం, శిక్షణ పొందిన మంత్రసానులతో ప్రసవం చేయించడం, నవజాత శిశువును వెచ్చని ప్రదేశంలో ఉంచడం, శిశువు వ్యాధి లక్షణాలను గమనిస్తూ వైద్యం చేయించడం, ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించడం, కనీసం తొలి ఏడాది వరకు తల్లిపాలతోనే శిశువును పెంచడం, తల్లిబిడ్డలకు ఇన్‌ఫెక్షన్ కలుగకుండా చూడడం, తల్లితండ్రులకు పిల్లల పెంపకం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడం లాంటి టిప్స్ పాటించే విధంగా "శిశు సంరక్షణ దినం" వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల పెంపకం పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ రేపటి ప్రపంచ ప్రగతికి పునాదులు ఇవ్వగల సామర్థ్యాలు కలిగిన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం, మన చిన్నారుల ఉజ్వల భవితకు అవసర పోషణనిద్దాం.

# శాస్త్ర పరిశోధనలో సి.వి.రామన్ ఘనత

విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడిరచారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడిరచిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడిరప జేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయంలోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమ్మైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్ధ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణలోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడ్కెనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే సృటి క



నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమ్కెన సృజనాత్మక కళా రూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధ్కెర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులప్కె పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్టమొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929లో "న్కెట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మ్కెనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమ్కెనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు.

అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ "రాయల్ సొస్కెటీ" సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు "సర్" బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్ఠాత్మకమ్మైన "ఫ్రాంక్లిన్ మెడల్" లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్ధ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ స్కెన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ స్కెన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరు-పాళ్ళు భారతీయునిగా ఈ గడ్డప్కెనే చదువుకొని, పరిశోధనలు జరిపి స్కెన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం స్కెన్సు రంగంలో విజయ ధంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు స్కెన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రోస్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణప్కె జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కెన్స్ డ్కెరెక్టర్ గా రిట్కెరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డ్కెమండ్, క్రిస్టల్ తదితర అంశాలప్కె పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కెన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో స్కెన్సు అభివృద్ధికి మార్గదర్శకులయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.

# భారత్‌లో క్షయ వ్యాధి భారం తగ్గలేదా !

అంటువ్యాధుల్లో క్షయ లేదా టిబి ప్రమాదకరమైనది, ప్రాణాంతకమైనదిగా గుర్తించబడిరది. ప్రధానంగా ఊపిరితిత్తులకు వచ్చే టిబి అంటువ్యాధి "మైకోబ్యాక్టీరి యమ్ ట్యుబర్క్యులోసిస్" బ్యాక్టీరియా వల్ల సంక్రమి స్తుంది. వ్యాధి సోకిన రోగులు దగ్గడం, తుమ్మడం, మాట్లాడడం, నవ్వడం లాంటివి చేసినపుడు సమీపంలో ఉన్న ఇతరులకు సోకుతుంది. చికిత్సలో భాగంగా 4-రకాల యాంటీ బ్యాక్టీరియల్ మందుల కలయికతో టిబిని నయం చేస్తారు. ఇలాంటి ట్యుబర్క్యులోసిస్ లేదా టిబి వ్యాధి నివారణ, నిర్ధారణ, చికిత్స, కట్టడికి భవిష్యత్తు ప్రణాళికలు లాంటి అంశాలను అధ్యయనం చేసి 29 అక్టోబర్ 2024న ఐరాస-డబ్ల్యూహెచ్‌ఓ సంస్థ "గ్లోబల్ టిబి రిపోర్ట్-2024"ను



జెనీవాలో విడుదల చేసింది. టిబి వ్యాధి భారం భారత్‌లో క్రమంగా తగ్గుతున్నట్లు స్పష్టం అవుతున్నప్పటికీ ప్రపంచ దేశాలతో పోల్చితే భారత్‌లో టిబి కేసులు అత్యధికంగా నమోదు కావడం కొంత కలవరపరిచే అంశంగా పేర్కొనబడిరది.

2023లో ప్రపంచవ్యాప్తంగా 10.8 మిలియన్ల కేసుల్లో లక్ష జనాభాలో 134 కేసులు టిబి కేసులు నమోదు కాగా 2015లో లక్షకు 237 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో 6.1 శాతం హెచ్‌ఐవి సోకిన వారికి సంభవించాయని తేలింది. 2023లో ఆగ్నేయ ఆసియాలో 45 శాతం, ఆఫ్రికాలో 24 శాతం, పశ్చిమ పసిఫిక్‌లో 17 శాతం, తూర్పు మెడిటరేనియన్‌లో 8.6 శాతం, అమెరికాలో 3.2 శాతం, యూరోప్‌లో 2.1 శాతం టిబి కేసులు బయట పడినట్లు నివేదిక వివరిస్తున్నది. ప్రపంచ క్షయవ్యాధి లేదా ట్యుబర్క్యులోసిస్ (టిబి) కేసుల్లో అత్యధికంగా సంఖ్యలో 26 శాతం వరకు భారత్‌లోనే ఉన్నాయని, 55.9 శాతం ప్రపంచ టిబి కేసులు కేవలం ఐదు దేశాల్లోనే నమోదు అవుతున్నాయని తాజాగా డబ్ల్యూహెచ్‌ఓ విడుదల చేసిన "ప్రపంచ టిబి నివేదిక 2024 (గ్లోబల్ టిబి రిపోర్ట్ - 2024)" స్పష్టం చేస్తున్నది. భారత్‌లో 26 శాతం, ఇండోనేషియాలో 10 శాతం, చ్కెనాలో 6.8 శాతం, ఫిలిప్పీన్స్‌లో 6.8 శాతం, పాకిస్థాన్‌లో 6.3 శాతం టిబి కేసులు ఉన్నాయని నివేదిక వెల్లడిరచింది. 2024లో 193 దేశాలకు చెందిన టిబి కేసుల వివరాలు ఈ నివేదికలో చోటు దక్కించుకున్నాయి.

భారత ప్రభుత్వ అమలు చేస్తున్న "ఆయుష్మాన్ ఆరోగ్య మందర్"తో పాటు "నేషనల్ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామ్", "మల్టీ-డ్రగ్-రెసిస్టెంట్ టిబి(ఎండిఆర్-టిబి)" కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా టిబి కేసులు తగ్గడం లేదా చికిత్స అందుబాటులోకి రావడం గమనించారు. భారతదేశంలో 2010లో టిబి కారణ మరణాలు 5.8 లక్షలు ఉండగా, 2023లో 3.2 లక్షలకు తగ్గాయని, హెచ్‌ఐవి సోకిన లేదా సోకని వారితో కలిపి 26 శాతం ప్రపంచ టిబి కేసులు నమోదు అయ్యాయని స్పష్టం అవుతున్నది. టిబి చికిత్సలు పెరుగుతున్నాయని, అయినా పోషకాహారలోపం, మధుమేహం, పొగాకు ఉత్పత్తుల వాడకం పెరగడంతో టిబి కారణ మరణాలు సంభవిస్తున్నట్లు నివేదిక పేర్కొంటున్నది. కోవిడ్ అనంతరం టిబి నివారణకు ప్రభుత్వ కేటాయింపులు తగ్గాయని, కాని గత ఏడాది 2022తో పోల్చితే 2023లో 38 శాతం అధిక నిధులు (3400 కోట్లు) కేటాయించడం జరిగినట్లు తెలుస్తున్నది. 2015లో 72 శాతం టిబి వ్యాధిగ్రస్తులకు చికిత్స అందగా, 2023లో 89 శాతానికి (27 లక్షల కేసుల్లో 25.1 లక్షల కేసులకు చికిత్స లభిస్తున్నట్లు) అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తున్నది. టిబి ప్రమాదకర, ప్రాణాంతక అంటువ్యాధి అని గుర్తించడం మన కనీస కర్తవ్యం. టిబి వ్యాధి సోకిన వ్యక్తులకు దూరంగా ఉండడం, ఆ రోగులకు సరైన చికిత్సలను చేయించడం తప్పనిసరి అని గమనించాలి. తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే టిబి నివారణ సాధ్యపడితుందని, టిబి పట్ల అవగాహన కలిగి క్షయ రోగాన్ని ప్రపంచ మానవాళి తరిమేయాలని కోరుకుందాం, టిబి రహిత భారత కలలను సాకారం చేసుకుందాం.

# రాజకీయ అనుభవశాలి రంగా

గోగినేని రంగనాయకులు... ఈ పేరు అంతగా ప్రాచుర్యం లేనిది. ఈ పేరు చెపితే దేశంలో గుర్తు పట్టే వారు దాదాపు ఉండక పోవచ్చు. ఆయన ఒక నిబద్ధత కలిగిన పాతతరం రాజకీయ నాయకులు. ఆయనను భారత రైతాంగ ఉద్యమపితగా భావిస్తారు. సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కిన ప్రజాప్రతినిధి. లోక్‌సభలోనూ, ఇటు రాజ్యసభలోనూ 60 ఏళ్ళు ర్కెతుల పక్షాన పోరాడిన నాయకులు. రాజకీయ అవగాహన కలిగిన వారికి ఇప్పుడు ఆయనెవరో స్ఫురణకు వచ్చి ఉంటుంది. రైతాంగ విధానాలకు మద్దతు నిచ్చిన ఆయనే సుధీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఆచార్య ఎన్.జి.రంగా. ఆచార్య రంగా (నవంబరు 7, 1900 - జూన్ 9, 1995) భారత స్వాతంత్ర్య సమర యోధులు, పార్లమెంటు సభ్యులు, రైతు నాయకుడు. 1935 లో తొలిసారి కేంద్ర శాసనసభకు సభ్యుల్కై అప్పటి నుంచి మరణించే వరకు నిరంతరం పార్లమెంటేరియన్ గానే కొనసాగారు. రంగా, 1900, నవంబరు 7 న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ దంపతులకు జన్మించారు. నిడుబ్రోలులో ప్రాథమిక విద్యను ముగించుకొని, గుంటూరు ఆంధ్రా క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రు ల్కెనారు. 1924లో భారతీ దేవితో రంగా వివాహం జరిగింది. 1926 లో ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం నుండి ఆర్ధ శాస్త్రములో బి.లిట్ పొంది భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత మద్రాసు లోని పచ్చయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ప్రధానంగా హేతువాది. 1930లో మహాత్మా గాంధీ పిలుపుకు స్పందించి రంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1933లో రైతు కూలీ ఉద్యమానికి నేతృత్వం వహించారు. కిసాన్ కాంగ్రేస్ పార్టీని స్థాపించారు. రైతుకూలీల పరిస్థితిపై గాంధీతో చారిత్రాత్మక చర్చలు జరిపారు. ఈ చర్చలలోని ముఖ్యాంశాలపై "బాపు దీవెనలు" అన్న పేరుతో రంగా ఒక పుస్తకాన్ని వెలువరించారు. ఆంధ్రలో తొలిసారి రాజకీయ పాఠశాలలను ప్రారంభించిన ఖ్యాతి



రంగాదే. నిడుబ్రోలులో రామనీడు పేరుతో రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసారు. 1933వ సం.లో రంగా స్థాపించిన రాజకీయ విద్యాలయాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు , కొణిజేటి రోశయ్య కూడా రంగా శిష్యులే. ఆ పాఠశాల గత మధుర స్మృతులకు సజీవ సాక్ష్యంగా నేటికి నిడుబ్రోలులో కొనసాగుతుంది. తొలి రాజకీయ పాఠశాలలో పుచ్చలపల్లి సుందరయ్యతో సహా కొందరు కమ్యూనిసులూ పాల్గొన్నారు. రంగా ఆంగ్లంలోను, తెలుగులోను మంచి రచయిత. 'హరిజన నాయకుడు' అనే నవల కూడా రాశారు. ఆంధ్ర రాజకీయాలలో గాంధీ అనుచరుడిగా పట్టాభి సీతారామయ్య ఉండగా, రంగా గాంధీకి సన్నిహితుడు కాలేక పోయారు. అయినా పార్టీ సిద్ధాంత పరంగా గాంధేయుని గానే కొనసాగారు. సుభాస్ చంద్రబోస్ అంటే ఇష్టపడేవారు. 1937 నుంచి వాహిని అనే పత్రికను నడిపారు. 1938 నాటికే ఇందూలాల్ యాగ్నిక్‌తో కలిసి కిసాన్ సభలు నిర్వహించారు. ప్రకాశం పంతులుతో కలిసి ఆంధ్ర రాజకీయాలలో కీలక పాత్ర వహించిన రంగాకు చాలా మంది శిష్యులు ఉండేవారు. గౌతు లచ్చన్న, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కందుల ఓబుల రెడ్డి, చేగిరెడ్డి బాలి రెడ్డి, ఎన్.వి. నాయుడు, నీరుకొండ రామారావు, బీశెట్టి అప్పారావు, పి.రాజగోపాల నాయుడు ఇత్యాదులు ఎందరో రంగా పిలుపు నందుకొని రాజకీయాలలో ప్రవేశించారు. 1946లో కోపెన్ హేగన్‌లో జరిగిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గన్కెజెషన్ సదస్సులో, 1948లో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక సంస్థ సదస్సులోనూ, 1952లో ఒట్టావాలో జరిగిన అంతర్జాతీయ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులోను, 1954లో న్యూయార్కులో జరిగిన ఇంటర్నెషనల్ పెజెంట్ యూనియన్, 1955లో టోక్యోలో జరిగిన ఆసియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంటు లోను భారత దేశం తరఫున ప్రతినిధిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికలు వచ్చేనాటికి ముఠా తగాదాల కారణంగా రంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి కృషీకార్ లోక్ పార్టీ స్థాపించారు. ఆ ఎన్నికలలో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో మాత్రమే కృషీకార్ లోక్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. తరువాత సహకార రంగ వ్యవసాయానికి బద్ధ వ్యతిరేకి అయిన రాజాజీతో కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించారు. రంగా స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుల్కె ఒక దశాబ్దం పాటు నిర్వహించారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో పార్టీ 25 స్థానాలలో గెలిచి బలమైన ప్రతి పక్షముగా రూపుదిద్దు కొన్నది. 1972లో రంగా తిరిగి కాంగ్రెస్ (ఐ)లో చేరి, ఇందిరా గాంధీ కి సన్నిహితుల్కె చివరి వరకూ కాంగ్రెస్ లోనే కొనసాగారు. ఆంధ్రలో సంస్కరణ వివాహాలను రంగా ప్రోత్సహించారు. 1952 నుండి 62 వరకు తెనాలి, 62 నుండి 67 వరకు చిత్తూరు, 67 నుండి 70 వరకు శ్రీకాకుళం, 80 నుండి 84, 84 నుండి 89 వరకు, 89 నుండి 91వరకు మూడుసార్లు వరుసగా గుంటూరు లోకసభ నియోజకవర్గ స్థానాలకు ప్రాతినిధ్యం వహించారు. 1946లో కోపెన్ హేగన్‌లో జరిగిన వ్యవసాయ సమాఖ్యలో పాల్గొన్నారు. 1952లో కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశంలో పాల్గొని అటావా నగరంలో ప్రసంగించారు. 1954లో న్యూయార్క్‌లో జరిగిన అంతర్జాతీయ ర్కెతు సమాఖ్యలో ప్రధానోపన్యాసం చేశారు. 1955లో టోక్యోలో జరిగిన 'ఏషియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంట్' సభలో సుదీర్ఘోపన్యాసం చేశారు.



# వీటిని పచ్చిగా తింటున్నారా..
## అయితే మీరు డేంజర్‌లో పడినట్లే!

పచ్చి కూరగాయలు ఆరోగ్యానికి మంచివే. వీటిని డ్కెలీ తినడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతుంటారు. అయితే కూరగాయల్లో క్యారెట్, బీట్‌రూట్ ఇలా కొన్నింటిని పచ్చిగా తింటారు. వీటిని పచ్చిగా తిన్నా కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే కొన్ని రకాల పదార్థాలను మాత్రం అసలు పచ్చిగా తినకూడదు. అలా తినడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా ఫిట్‌నెస్ పాటించేవారు గుడ్లు, పాలు వంటి వాటిని పచ్చిగా తింటారు. తెలియక కొందరు పచ్చిగా ఉండే పదార్థాలను తినడం వల్ల అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. పచ్చిగా తినడం వల్ల తినే ఫుడ్ జీర్ణం కాదు. కొన్ని రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే పచ్చిగా తినకూడదని ఆహార పదార్థాలేంటి? వాటిని తినడం వల్ల కలిగే నష్టాలు ఏంటో తెలియాలంటే స్టోరీ మొత్తం చదివేయండి.బంగాళదుంపలు: వీటిని పచ్చిగా తింటేనే ఆరోగ్యమని కొందరు తింటుంటారు. అయితే వీటిని పచ్చిగా తినడం వల్ల ఆరోగ్యానికి చెడు జరుగుతుంది. పచ్చి బంగాళ దుంప తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. అలాగే పచ్చి బంగాళ దుంపలో గ్లైకో ఆల్కలాయిడ్స్ ఉంటాయి. ఇవి శరీరానికి హాని కలిగించడంతో పాటు అలెర్జీలకు దారితీస్తుంది. వీటిని పచ్చిగా కంటే వండుకుని తినడమే బెటర్ అని నిపుణులు చెబుతున్నారు. చిక్కుడు కాయలు: చిక్కుడు కాయలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో ఉండే పోషకాల వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే వీటిని పచ్చిగా తినడం ఆరోగ్యానికి హానికరం. పచ్చిగా తినడం వల్ల కొన్నిసార్లు ఫుడ్ పాయిజన్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని వండి తింటేనే ఆరోగ్యం. లేకపోతే జీర్ణ సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. పచ్చి గుడ్లు, పాలు: కొందరు జిమ్‌కు వెళ్లే వాళ్లు పచ్చి గుడ్లు, పాలను తింటారు. సాధారణంగా ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు. కానీ పచ్చి గుడ్లు, పాలను తీసుకోవడం వల్ల కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. వీటిని తింటే అనారోగ్య సమస్యల బారిన పడతారు. పాలను మరిగించకుండా తాగితే పాలలోని బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీనివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు, అలెర్జీ, చర్మ సమస్యలు కూడా వస్తాయి. గుడ్లు ఉడికించి తినడమే ఆరోగ్యానికి మంచిది. డ్కెలీ ఉడికించి తింటేనే బలంగా ఉంటారు. మెలకలు: మెలకెత్తిన గింజలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఇందులోని పోషకాలు అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుంది. అయితే కొందరు వీటిని పచ్చిగానే తింటారు. ఇలా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెలకెత్తిన గింజలను వేడి చేయకుండా పచ్చిగా తింటే అందులోని పోషకాలు శరీరానికి అందవు. కాబట్టి స్టీమ్ చేసి లేదా ఉడికించి మాత్రమే మెలకెత్తిన గింజలను తీసుకోండి.




# ప్రతిరోజూ గ్రీన్ టీ తాగితే ఏమవుతుందంటే?

గ్రీన్ టీ తాగే ట్రెండ్ ప్రస్తుతం బాగా పెరిగింది. ఫ్యాటీ లివర్ ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం గ్రీన్ టీని తయారు చేసి తాగడం చేస్తున్నారు ప్రజలు. చాలామంది గ్రీన్ టీ బరువు తగ్గడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుందని నమ్ముతారు. ఇది జీవక్రియ రేటును సరిచేయడం ద్వారా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీన్ని రోజూ సరైన మోతాదులో తీసుకుంటే, దాని ప్రభావం వల్ల ముఖంలో కూడా మంచి రూపం కనిపిస్తుంది. ఆరోగ్య నిపుణులు, డైటీషియన్లు కూడా ప్రతిరోజూ ఈ హెల్తీ డ్రింక్ తాగాలని సూచిస్తున్నారు. అయితే, గ్రీన్ టీ వినియోగానికి సంబంధించి ప్రజల మనస్సులో చాలా ప్రశ్నలు ఉన్నాయి. అందులో ఖచ్చితంగా తలెత్తే ఒక పెద్ద ప్రశ్న ఏమిటంటే.. అది ఎక్కువగా తాగడం వల్ల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం ఉంటుందని. ఇకపోతే, గ్రీన్ టీ తాగడానికి సంబంధించిన కొన్ని తప్పులు, ముఖ్యమైన విషయాలనుచూస్తే.. వేసవిలో దీన్ని ఎక్కువగా తాగడం వల్ల ఒక్కోసారి ముక్కునుంచి రక్తం లేదా ఇతర హాని కలుగుతుందని ఆయుర్వేద నిపుణులు తెలిపారు. చలికాలంలో కూడా దీన్ని ఒకటి లేదా రెండు కప్పులు మాత్రమే తాగాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొంతమంది ఎక్కువ ప్రయోజనాలను పొందడానికి ఎక్కువ కప్పులు తాగుతారు. దాని కారణంగా వారికి జీర్ణ సమస్యలు మొదలవుతాయి. కొంతమంది రోజు మొత్తంలో టీ, కాఫీ, గ్రీన్ టీ ఇలా అన్ని తాగుతుంటారు. ఆయుర్వేద నిపుణులు ఈ అలవాటును పెద్ద తప్పుగా పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల మీ శరీరానికి లాభానికి బదులు హాని కలుగుతుందని అంటున్నారు. ఒకవేళ కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలున్న వారు పొరపాటున కూడా గ్రీన్ టీని తాగకూడదు. ఇలా చేయడం వల్ల పొట్ట ఆరోగ్యం పాడవుతుంది. అజీర్తి సమస్య ఉన్న వ్యక్తులు దానిని మీ నుండి దూరంగా ఉంచాలి.



# మెంతి ఆకుకూరతో.. ఆ సమస్యలన్నీ పరార్..

ప్రస్తుతం ఉన్న కాలంలో ప్రతి ఒక్కరిని పట్టిపీడిరచే సమస్య డయాబెటిస్ సమస్య.. చిన్న పెద్ద తేడా లేకుండా చాలామంది ఈ మహమ్మారి బారిన పడుతూ ఉన్నారు. దీంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యము..ఇందుకోసం మన జీవనశ్కెలి ఆహార విషయంలో కూడా చాలా మార్పులు చేసుకోవాలంటు ఆరోగ్య నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. డయాబెటిస్ బాధ్యతలు మెంతుకూరను తమ ఆహారంలో చేర్చుకున్నట్లు అయితే మంచి ఫలితాలు ఉంటాయని తెలియజేస్తున్నారు. నిజానికి మధుమేహ గ్రహస్తులకు మెంతి ఆకుకూర అనేది గొప్ప ఆహారం. మెంతి ఆకుకూరను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం. మెంతి ఆకుకూరలో యాంటీ డయాబెటిస్ గుణాలు చాలా పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా మెంతి గింజలలో కూడా ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయట. అందుకు సంబంధించి సౌదీ అరేబియాలో ఒక విశ్వవిద్యాలయంలో పరిశోధనలో ఈ విషయాలు బయటపడ్డాయట. ఇందులో యాంటీ కాన్సర్, యాంటీ పరాసిటిక్, హైపో కొలస్ట్రాలేమిక్, యాంటీ డయాబెటిక్, యాంటీ ఫెర్టిలిటీ ఇతరత్ర లక్షణాలు మెంతి ఆకులలో చాలా ఉన్నాయని తెలియజేశారు. ప్రతిరోజు ఆహారంలో ఈ ఆకుకూరను చేర్చుకోవడం వల్ల ప్రోటీన్స్ ఫైబర్ వంటివి పుష్కలంగా శరీరానికి అందుతాయట. మధుమేహంలో మెంతి ప్రయోజనాలు విషయానికి వస్తే ట్కెప్-1, ట్కెప్-2 డయాబెటిస్ కి జీర్ణక్రియ లక్షణాలను తగ్గించడానికి చాలా ఉపయోగపడుతుందట. దీనివల్ల రోగులు రక్తంలో ఉండే చక్కెర స్థాయిని సైతం తగ్గించేలా చేస్తుంది.ట్కెప్ -1 డయాబెటిస్ రోగులు ప్రతిరోజు ఆహారంలో 100 గ్రాముల మెంతి పొడిని గింజలను తీసుకున్నట్లు అయితే చెడు కొలెస్ట్రాల్, ఎల్ డి ఎల్, తగ్గుతుందని పరిశోధకులు ఇటీవల తెలియజేశారు. మెంతిలోని ఉండే యాంటీ వైరల్ వల్ల గొంతు నొప్పి నుంచి వెంటనే ఉపశమనాన్ని కలిగిస్తాయట. అలాగే జుట్టు రాలే వాళ్లకు కూడా పెరిగేలా చేస్తుందని మలబద్ధక సమస్య, మూత్రపిండ వ్యాధి, పేగు ఆరోగ్యం, ల్కెంగిక సమస్యలు ఇతరత్రా వాటిని మెంతి ఆకుకూరలు ప్రభావితం చేస్తాయట.. ఈ మెంతి ఆకులతోనే కాకుండా నీరు, చట్నీ, ఫ్రై చేసుకుని తిన్నా కూడా ఉపయోగం ఉంటుందట.



# ఈ లక్షణాలు ఉంటే కిడ్నీ క్యాన్సర్ కావచ్చు

ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ క్యాన్సర్ వేగంగా పెరుగుతోంది. కిడ్నీలో ఉండే అనారోగ్యకరమైన కణాలు అనియంత్రితంగా పెరగడం, కణితి రూపంలో ఉన్నప్పుడు ఈ వ్యాధి సంభవిస్తుంది. ఈ వ్యాధి ఏ వయస్సులోన్కెనా సంభవించవచ్చు. కానీ ప్రజలలో పెరుగుతున్న వయస్సుతో ప్రమాదం పెరుగుతుంది. స్త్రీల కంటే పురుషులకు కిడ్నీ క్యాన్సర్ వచ్చే అవకాశం రెండింతలు. ప్రారంభ దశలలో మూత్రపిండ క్యాన్సర్ లక్షణాలు కనపడవు. కాబట్టి అంత సులువుగా కనిపెట్టలేము. ఇకపోతే, మూత్రపిండాల క్యాన్సర్ ప్రారంభ లక్షణాల విషయానికి వస్తే.. మూత్రపిండ క్యాన్సర్ అత్యంత సాధారణ లక్షణం మూత్రంలో రక్తం రావడం. మూత్రంలో పింక్, ఎరుపు లేదా గోధుమ రక్తం కనిపించవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట తరచుగా మూత్రవిసర్జన కిడ్నీ క్యాన్సర్ సంకేతం. అలాగే కడుపు లేదా వెన్ను, ఇంకా వెనుక భాగంలో నొప్పి ఎక్కువుగా ఉంటే మూత్రపిండ క్యాన్సర్ లక్షణం. ఈ నొప్పి నిరంతరంగా లేదా అడపాదడపాగా ఉండవచ్చు. కిడ్నీ క్యాన్సర్ శరీరంలో అలసట, బలహీనతను కలిగిస్తుంది. మీరు వ్యాయామం లేకుండా బరువు కోల్పోతే అది కూడా కిడ్నీ క్యాన్సర్ సంకేతం కావచ్చు. కిడ్నీ క్యాన్సర్ యొక్క ఇతర లక్షణాల విషయానికి వస్తే.. అధిక రక్తపోటు, ఆకలి నష్టం, వికారం, వాంతులు, జ్వరం, రక్తహీనత ఉంటాయి. ధూమపానం చేసేవారిలో కిడ్నీ క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. అలాగే అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారిలో కిడ్నీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక రక్తపోటు మూత్రపిండాల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. మీ కుటుంబంలో ఎవరికైనా కిడ్నీ క్యాన్సర్ ఉంటే, మీ రిస్క్ కూడా పెరుగుతుంది. పాలీసిస్టిక్ కిడ్నీ వ్యాధి వంటి కొన్ని రకాల కిడ్నీ వ్యాధి కిడ్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. కాడ్మియం, ట్ర్కెక్లోరెథిలిన్ వంటి కొన్ని రసాయనాలు కిడ్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.

# కీళ్ల సమస్యలకు చెక్ పెట్టాలంటే..!



వయస్సు పెరగడం, జీవనశ్కెలిలో మార్పులు వల్ల చాలా మంది ఈ రోజుల్లో కీళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వయస్సు పెరిగిన తర్వాత అనారోగ్య సమస్యలు రావడమనేది సాధారణమే. కానీ పోషకాలు లేని ఆహారం తీసుకోవడం వల్ల ఈ రోజుల్లో చాలామంది కీళ్ల సమస్యలతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యల నుంచి అయిన విముక్తి చెందాలంటే ముఖ్యంగా చేయాల్సింది ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బాడీకి ఆరోగ్యాన్నిచ్చే ఆహారాలు తీసుకోకపోవడం వల్లే అనారోగ్య సమస్యలు వస్తాయి. కొందరు పోషకాలు ఉండే ఫుడ్ తీసుకోకపోవడం వల్ల ఎక్కువగా కీళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కీళ్ల సమస్యలకు జాగ్రత్త వహించకపోతే ఆర్థరైటిస్, బోలు ఎముకల వ్యాధులు బారిన పడాల్సి వస్తుంది. ఈ రోజుల్లో కొందరు యంగ్ ఏజ్‌లోనే కీళ్ల సమస్యల బారిన పడుతున్నారు. ఈ సమస్య వస్తే నడవడం, ఎక్కువ సమయం కూర్చోలేకపోవడం, తమ పనులు చేసుకోవడానికి కూడా చాలా కష్టం అవుతుంది. ఈ సమస్య ఉన్నవారు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ వ్యాయామం వంటివి చేయాలి. అయితే కీళ్ల సమస్యలు ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చో తెలుసుకోవాలంటే స్టోరీ మొత్తం చదివేయండి. కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారు పోషకాలు ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా కాల్షియం ఎక్కువగా ఉండే పాలు, గుడ్లు, చేపలు తీసుకోవాలి. వారినికొకసారి అయిన చేపలను తినడం అలవాటు చేసుకోవాలి. చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కీళ్ల సమస్యలను తగ్గించడంతో పాటు శరీర ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. డ్కెలీ వ్యాయామం చేయడం, వాకింగ్, యోగా, మెడిటేషన్ వంటివి చేస్తుండాలి. కీళ్ల సమస్యలు ఉన్నవారు చిప్స్, ప్రాసెస్ చేసిన ఫుడ్, నూడిల్స్, పోషకాలు లేనివి ఎక్కువగా తీసుకోకూడదు. ముఖ్యంగా ప్లాస్టిక్‌లో ఉన్న పదార్థాలను అసలు తినకూడదు. ఆర్టిఫిషియల్ స్విటెనర్ కూడా తినకూడదు. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు కీళ్ల సమస్యలు కూడా పెరుగుతాయి.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# విదేశాల నుంచి ఈజీగా
## యూపీఐ ద్వారా డబ్బులు పంపొచ్చు




యూపీఐల ద్వారా చెల్లింపులు ఒకప్పుడు అమెరికా, రష్యా, జపాన్, జర్మనీ లాంటి దేశాల్లో మాత్రమే ఉండేవి. కానీ పెద్ద నోట్ల రద్దు, కరోనా పరిస్థితుల నేపథ్యంలో యూపీఐల వినియోగం ఏటేటా పెరుగుతోంది. ఆన్‌డ్రాయిడ్ ఫోన్ ఉన్న అందరూ చెల్లింపులను ఎక్కువగా యూపీఐల ద్వారాచే జరుపుతున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ని అభివృద్ధి చేసింది. మొబైల్ పరికరాల ద్వారా పర్సనల్ ఖాతాలు, బ్యాంకులు మరియు వ్యాపారి ఖాతాల మధ్య నిజ-సమయ బదిలీలను యూపీఐ అనుమతిస్తుంది. ఇది ఆన్‌లైన్ చెల్లింపులను సౌకర్యవంతంగా, సులభతరం చేస్తూ తక్షణం బ్యాంక్-టు-బ్యాంక్ చెల్లింపులను కూడా సులభతరం చేస్తుంది. ఇది భారతదేశంలో అత్యంత ప్రాధాన్య చెల్లింపు వ్యవస్థ. ఎన్‌పీసీఐ ప్రకారం రోజుకు యూపీఐ లావాదేవీ పరిమితి రూ.1 లక్ష. అయితే, క్యాపిటల్ మార్కెట్‌లు, బీమా, వసూళ్లు మరియు విదేశీ ఇన్‌వర్డ్ రెమిటెన్స్‌లకు సంబంధించిన లావాదేవీలకు పరిమితి రూ.2 లక్షలు. పన్ను చెల్లింపులు విద్యా సంస్థలు మరియు ఆసుపత్రులకు చెల్లింపులు, ఐపీవోఎం చెల్లింపులు, ఆర్‌బీఐ రిటైల్ డైరెక్ట్ పథకాల చెల్లింపు గరిష్టంగా రోజువారీ బదిలీ పరిమితి రూ.25 వేల నుంచి రూ.1 లక్ష మధ్య బ్యాంకు నుండి బ్యాంకుకు మారవచ్చు . కొన్ని బ్యాంకులు కూడా రోజుకు బదులుగా వారానికి లేదా నెలకు యూపీఐ బదిలీ పరిమితులను సెట్ చేశాయి. ఇక విదేశీల నుంచి భారతీయులకు యూపీఐ ద్వారా చెల్లింపుల కూడా ఇప్పుడు పెరియాయి. మొదట తక్కువగా అనుమతి ఇచ్చారు. ఎన్‌ఆర్‌ఈ/ఎన్‌ఆర్‌ఓ ఖాతాలు ఉన్న ఎన్‌ఆర్‌ఐలు ఇప్పుడు యూపీఐ ద్వారా రోజుకు రూ.లక్ష బదిలీ చేసే అవకాశాన్ని ఎన్‌పీసీఐ కల్పించింది. దీనికోసం వినియోగదారులు బ్యాంకు అకౌంట్‌కు లింకై ఉన్న ఇంటర్నేషనల్ ఫోన్ నంబర్‌తో ఏదైనా యూపీఐని ఎనబుల్డ్ యాప్‌లో లాగిన్ చేసుకోవాలి. అమెరికా, కెనడా, యూకే, యూఏఈ సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఉన్న వారికి ఇది అందుబాటులో ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఐడీబీఐ, యాక్సిస్, డీబీఎస్ వంటి బ్యాంకుల్లో ఖాతాలున్న వారు ఈ సేవలను వాడుకోవచ్చు.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ విద్యుత్ బైక్ సీ6



ఐషర్ మోటార్స్ అనుబంధ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ 'ఫ్లయింగ్ ఫ్లీ' బ్రాండ్ పేరిట విద్యుత్ బైక్‌ల విభాగంలోకి అడుగుపెట్టింది. ఇందులో తొలి మోడల్ సీ6ను ఆవిష్కరించింది. 2026 ప్రారంభంలో ఈ బైక్‌లు విపణిలోకి విడుదలవుతాయని బైక్ ఆవిష్కరణ సందర్భంగా ఐషర్ మోటార్స్ ఎండీ, సీఈఓ సిద్ధార్థ లాల్ ఇక్కడ వెల్లడిరచారు. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 బైక్‌ల విక్రయాల కోసం ఐరోపా, అమెరికా, బ్యాంకాక్, బ్రెజిల్ మార్కెట్లపై ఎక్కువగా దృష్టి సారిస్తామని తెలిపారు. మధ్య స్థాయి బైక్‌ల విభాగంలో అంతర్జాతీయ లీడర్‌గా ఉన్న తమ సంస్థ, విద్యుత్ ద్విచక్ర వాహనాల్లోనూ అవకాశాలను దక్కించుకోవాలనుకుంటోందని పేర్కొన్నారు. విద్యుత్ బైక్‌లను భారత్‌లో (చెన్నై ప్లాంట్) తయారు చేస్తామని రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి.గోవిందరాజన్ వెల్లడిరచారు. ఈ ప్లాంట్‌లో ఏడాదికి 1.5 లక్షల బైక్‌లను ఉత్పత్తి చేయగలమని తెలిపారు. మన దేశంలో విద్యుత్ వాహనాల విపణి నెమ్మదిగా వృద్ధి చెందుతోందని, వీటి విక్రయాల్లో.. రాయితీలు చెప్పుకోదగ్గ పాత్ర పోషిస్తున్నాయన్నారు. సీ6 విద్యుత్ బైక్ ధర, ఫీచర్లు తదితర వివరాలను సంస్థ వెల్లడిరచాల్సి ఉంది. ఈ ఏడాది అక్టోబరులో రాయల్ ఎన్‌ఫీల్డ్ మొత్తం 1,10,574 బైక్‌లను (2023 ఇదే నెలతో పోలిస్తే 31% వృద్ధి) విక్రయించింది. అంతర్జాతీయ విక్రయాలు 3,477 నుంచి 8,688కి పెరిగాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు దేశ వ్యాప్తంగా 2,100 విక్రయశాలలు, అంతర్జాతీయంగా 60 దేశాల్లో సుమారు 850 స్టోర్లు ఉన్నాయి.

# రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్స్



బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సంబంధించిన 30 షేర్ల సెన్సెక్స్ విలువ నిన్నటి రోజు ముగింపుతో పోలిస్తే.. 295 పాయింట్ల పెరుగుదలతో 79771 స్థాయి వద్ద ప్రారంభమైంది. అదే సమయంలో, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా 24308.75 స్థాయి వద్ద భారీ పెరుగుదలతో ట్రేడిరగ్ ప్రారంభించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల కారణంగా గ్లోబల్ మార్కెట్ బూమ్ ప్రభావం భారత మార్కెట్ పై కూడా కనిపిస్తోంది. బిఎస్‌ఇ సెన్సెక్స్ మంగళవారం ముగింపు స్థాయి 79,476.63 నుండి 295 పాయింట్లు పెరిగి 79,771.82 వద్ద ప్రారంభమైంది. ఐకమరోవైపు ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా మంగళవారం 24,213.30 వద్ద ముగియగా.. నేడు 24,308.75 వద్ద ప్రారంభమైంది. మార్కెట్‌లో ఈ పెరుగుదల ప్రభావం ప్రీ-ఓపెనింగ్ సెషన్‌లో కూడా కనిపించింది. ఉదయం 9.15 గంటలకు స్టాక్ మార్కెట్ ప్రారంభమైనప్పుడు, 30 బిఎస్‌ఇ లార్జ్‌క్యాప్ స్టాక్‌లలో 22 బలమైన లాభాలను చవిచూశాయి. 8 షేర్లు నష్టాలలో ప్రారంభమయ్యాయి. అమెరికాలో జరిగే ఏ విషయమైనా సరే.. ఎన్నికలపైనా లేదా అమెరికా ఫెడ్ నిర్ణయాల గురించి అయినా భారతీయ మార్కెట్‌పై కూడా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు మార్కెట్‌పై కూడా ప్రభావం చూపుతాయి. ఎన్నికల ఫలితాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే, భారత స్టాక్ మార్కెట్‌లో ర్యాలీని చూడవచ్చని గ్లోబల్ బ్రోకరేజ్‌లు ఇప్పటికే అంచనా వేస్తున్నాయి. ఎన్నికల ఫలితాల్లో కూడా ఇలాంటి సంకేతాలే కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన ఆధిక్యత కారణంగా, స్టాక్ మార్కెట్ కూడా బలంగా ప్రారంభమైంది. చుడాలిమరి అమెరికా ఎన్నికల ఫలితాలు ఏవిధంగా భారతీయ స్టాక్ మార్కెట్స్ పై ప్రభావం చూపుతాయో.



# పసిడి ప్రియులకు షాక్..!

గత కొన్ని నెలలుగా దేశంలో బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా దీపావళి పండగతో పాటు పెళ్లిళ్ల సీజన్ రావడంతో.. గత రెండు వారాలుగా గోల్డ్ రేట్స్ పెరుగుతూ వచ్చాయి.దాంతో ఇప్పటికే ఆల్ టైమ్ గరిష్టాలకు ధరలు చేరుకున్నాయి. రెండు రోజులు స్థిరంగా ఉండి నిన్న ధరలు తగ్గాయని పసిడి ప్రియులు సంతోషించేలోపే మరలా గోల్డ్ షాక్ ఇచ్చింది. నేడు 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడిపై రూ.100.. 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (నవంబర్ 6) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,650గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.80,350గా ఉంది. మరోవైపు వెండి ధరలు మాత్రం కాస్త ఊరటనిస్తున్నాయి. వరుసగా మూడు రోజులు స్థిరంగా ఉన్న వెండి.. నిన్న తగ్గింది. నేడు మరలా స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో నేడు కిలో వెండి ధర రూ.96,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి లక్ష ఐదు వేలుగా నమోదైంది. ఇటీవలి రోజుల్లో లక్ష పన్నెండు వేలకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. అత్యల్పంగా బెంగళూరు, ముంబైలలో 96 వేలుగా ఉంది.

# నోయెల్ టాటా ఎంట్రీతో 13 ఏళ్ల తర్వాత
## మారిన టాటా కుటుంబ నియమాలు

టాటా ఫ్యామిలీ రూల్స్‌లో పెద్ద మార్పు వచ్చింది. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ బోర్డులో రతన్ టాటా సవతి సోదరుడు నోయెల్ టాటా చేరారు. టాటా కుటుంబ నిబంధనల ప్రకారం.. నోయెల్ టాటా టాటా సన్స్ బోర్డులో చేరలేరు. ఎందుకంటే, 2022 సంవత్సరంలో రతన్ టాటా నేతృత్వంలోని టాటా గ్రూప్ ఒక నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారం, టాటా ట్రస్ట్, టాటా సన్స్ ఛైర్మన్‌లు ఒకే వ్యక్తి కాకూడదు. కానీ నోయెల్ టాటా కోసం ఈ నియమం మార్చబడిరది. మొదటిసారిగా అదే వ్యక్తి టాటా ట్రస్ట్, టాటా సన్స్‌లో చోటు సంపాదించాడు. నోయెల్ టాటా




టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌ల నామినేటెడ్ సభ్యునిగా నియమితులయ్యారు. దీపావళికి ముందు జరిగిన టాటా సన్స్ వర్చువల్ సమావేశంలో ఈ మేరకు ఆన్‌లైన్ తీర్మానం ఆమోదించబడిరది. 2011 తర్వాత 13 సంవత్సరాలలో టాటా కుటుంబంలోని ఒక సభ్యుడు టాటా ట్రస్ట్, టాటా సన్స్ రెండిరటి బోర్డులలో చేరడం ఇదే మొదటిసారి. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్‌కు 66శాతం వాటా ఉంది. నోయెల్ టాటా చేరికతో టాటా ట్రస్ట్‌లు ఇప్పుడు టాటా సన్స్ బోర్డులో టీవీఎస్ ఛైర్మన్ ఎమెరిటస్ వేణు శ్రీనివాసన్, మాజీ రక్షణ మంత్రిత్వ శాఖ బ్యూరోక్రాట్ విజయ్ సింగ్‌లతో పాటు ముగ్గురు నామినీ డైరెక్టర్లను కలిగి ఉన్నారు. నోయెల్ టాటా, సింగ్, శ్రీనివాసన్, మెహ్లీ మిస్త్రీ ప్రస్తుతం టాటా ట్రస్ట్‌లను పరిపాలించే ఎగ్జిక్యూటివ్ కమిటీగా ఉన్నారు. అయితే ఈ విషయంలో టాటా సన్స్ ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం.. ట్రస్ట్ బోర్డులోని డైరెక్టర్లలో మూడిరట ఒక వంతు మందిని నామినేట్ చేయవచ్చు.

# డాక్టర్ రెడ్డీస్ ఆదాయాల్లో 17% వృద్ధి





ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆదాయం పెరిగినా, లాభం తగ్గిందని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ప్రకటించింది. ఏకీకృత ఖాతాల ప్రకారం ఈ సంస్థ రూ.8,016 కోట్ల ఆదాయంపై రూ.1,255 కోట్ల పన్ను తర్వాత లాభం నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.6,880 కోట్లు, పన్ను తర్వాత లాభం రూ.1482 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ఈసారి ఆదాయం 17% పెరిగినా, పన్ను తర్వాత లాభం 15% తగ్గింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధానికి ఈ సంస్థ రూ.15,688 కోట్ల ఆదాయాన్ని, రూ.2,647 కోట్ల పన్ను తర్వాత లాభాన్ని ఆర్జించింది. ఈపీఎస్ రూ.31.73 గా నమోదైంది.ప్రాంతాల వారీగా: సమీక్షా త్రైమాసికంలో ఉత్తర అమెరికా ఆదాయాలు 17%, ఐరోపా ఆదాయాలు 9% పెరిగాయి. జర్మనీ, యూకే, ఇతర ఐరోపా దేశాల్లో ఆకర్షణీయ వృద్ధి కనిపించింది. మనదేశంతో పాటు రష్యా ఆదాయాలూ 18% పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్లలో 20% వృద్ధి నమోదైంది. నాన్-కరెంట్ ఆస్తులపై ఇంపెయిర్‌మెంట్ ఛార్జి, వన్ టైమ్ ట్యాక్స్ ఖర్చు వల్ల లాభాలు తగ్గినట్లు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వివరించింది. రూ.1890 కోట్ల నగదు నిల్వలు: కంపెనీ చేతిలో ప్రస్తుతం రూ.1890 కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఫ్రీ-క్యాష్ ఫ్లో రూ.2,000 కోట్లు ఉన్నట్లు డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది. డెట్-టు-ఈక్విటీ నిష్పత్తి 0.06% కాగా, ఆర్‌ఓసీఈ (రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్) 28.5% (యాన్యువలైజ్డ్) ఉంది. ఈ రెండో త్రైమాసికంలో రూ.740 కోట్ల మూలధన వ్యయం నమోదైనట్లు కంపెనీ వివరించింది.



# హిందుస్థాన్ జింక్‌లో వాటా
## విక్రయానికి కేంద్రం రెడీ..

వేదాంతా గ్రూపునకు చెందిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌లో కేంద్ర ప్రభుత్వం 2.5 శాతం వాటాను విక్రయించనుంది. ఒక్కో షేరుకు రూ.505 ఫ్లోర్ ప్రైస్‌గా నిర్ణయించింది. ఈ విక్రయం ద్వారా రూ.5వేల కోట్లు ప్రభుత్వానికి సమకూరనున్నాయి. రెండ్రోజుల పాటు ఆఫర్ ఫర్ సేల్ జరగనుంది. బుధవారం ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు, గురువారం రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనొచ్చని దీపమ్ కార్యదర్శి తుహిన్ కాంత్ పాండే ఎక్స్‌లో వెల్లడిరచారు. మంగళవారం హిందుస్థాన్ జింక్ షేర్లు 2.99 శాతం లాభపడి రూ.559.45 వద్ద ముగిశాయి. ముగింపు ధరతో పోలిస్తే 9.7 శాతం డిస్కౌంట్‌కే ఫ్లోర్ ప్రైస్ నిర్ణయించడం గమనార్హం. 2002 వరకు ప్రభుత్వ యాజమాన్యంలోనే హిందుస్థాన్ జింక్ ఉంది. 2002 ఏప్రిల్‌లో 26 శాతం వాటాను ప్రభుత్వం వేదాంత అనుబంధ సంస్థ స్టెర్‌లైట్ ఆపర్చునిటీస్ అండ్ వెంచర్స్‌కు రూ.445 కోట్లకు విక్రయించింది. తదుపరి మార్కెట్ నుంచి 20 శాతం వాటాను, మరో 18.92 శాతం వాటాను ప్రభుత్వం నుంచి 2003 నవంబరులో వేదాంతా గ్రూప్ కొనుగోలు చేయడం ద్వారా తన మొత్తం వాటాను 64.92 శాతానికి పెంచుకుని, యాజమాన్య నియంత్రణాధికారం సాధించింది. హిందుస్థాన్ జింక్‌కు ప్రస్తుతం అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా లిమిటెడ్ ప్రమోటరుగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వానికి 29.5 శాతం వాటా ఉంది.

# 2036 ఒలింపిక్స్ భారత్‌లో..?



ప్రపంచంలో అత్యున్నత క్రీడావేదిక "ఒలింపిక్స్"ని భారత్ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. భారత ఒలింపిక్స్ అసోసియేషన్(ఐఓఏ) 2036లో భారతదేశంలో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ)కి అధికారికంగా ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ని పంపింది. ఒలింపిక్స్‌ని నిర్వహించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. 2036లో పారాలింపిక్స్ క్రీడలు జరుగుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2036లో భారత్ ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే ప్రధాని నరేంద్రమోడీ కలలకు ఇది అద్దంపడుతోంది. ఒక వేళ ఈ అవకాశం లభిస్తే భారత్‌లో యువత సాధికారత, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి పెంపొందించే విషయంలో ప్రయోజనాలను తీసుకురాగలదు. పలు సందర్భాల్లో ఈ క్రీడల నిర్వహణ గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పారిస్ ఒలింపిక్స్ అథ్లెట్లతో జరిగిన సంభాషణల్లో 2036 ఒలింపిక్స్ నిర్వహణ గురించి మాట్లాడారు. "భారతదేశం 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయంలో, గత ఒలింపిక్స్‌లో ఆడిన అథ్లెట్ల నుండి ఇన్‌పుట్ చాలా ముఖ్యం. మీరందరూ చాలా విషయాలను గమనించి, అనుభవించి ఉంటారు. మేము దీనిని డాక్యుమెంట్ చేసి ప్రభుత్వంతో పంచుకోవాలనుకుంటున్నాము." ప్రధాని అన్నారు. గతేడాది ముంబైలో జరిగిన 141వ రీజ సెషన్‌లో, 140 కోట్ల మంది భారతీయులు క్రీడలను నిర్వహించడానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నంగా ఆయన అభివర్ణించారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ థామస్ బాచ్ కూడా భారత్ ఆసక్తిని సమర్థించారు. 2036 ఒలింపిక్ క్రీడల్ని నిర్వహించడానికి భారత్‌తో పాటు మరో 10 దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. మెక్సికో (మెక్సికో సిటీ, గ్వాడలజారా-మాంటెర్రే-టిజువానా), ఇండోనేషియా (నుసంతారా), టర్కీ (ఇస్తాంబుల్), ఇండియా (అహ్మదాబాద్), పోలాండ్ (వార్సా, క్రాకో), ఈజిప్ట్ ( కొత్త అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్), మరియు దక్షిణ కొరియా (సియోల్-ఇంచియాన్) పోటీలో ఉన్నాయి.

## టీ20 కెప్టెన్‌ని ప్రకటించిన ఆస్ట్రేలియా



జోష్ ఇంగ్లిస్ పాకిస్థాన్‌తో జరగనున్న టి20 సిరీస్‌కు ఆస్ట్రేలియా కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. పెర్త్ లో జరుగుతున్న ప్రస్తుత సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో వన్డే జట్టుకు కూడా నాయకత్వం వహిస్తాడు.దీనికి కార ణం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సం బంధించిన సన్నాహాలపై కీలక టెస్టు ఆటగాళ్లు దృష్టి సారించారు. దింతో వన్డే, టీ20లకు ఆస్ట్రేలియా కొత్త కెప్టెన్‌ని ప్రకటించింది. వైట్ బాల్ క్రికెట్‌లో జోష్ ఇంగ్లిస్‌కు ఆస్ట్రేలియా బాధ్యతలు అప్పగించారు. కెప్టెన్‌గా, అతను వన్డేలో పాట్ కమిన్స్ ను, అలాగే టి20 ఇంటర్నేషనల్‌లో మిచెల్ మార్ష్ ను భర్తీ చేస్తాడు. జోష్ ఇంగ్లిస్ ఆస్ట్రేలియాకు వన్డేల్లో 30వ కెప్టెన్‌గా, టీ20లో 14వ కెప్టెన్‌గా నిలవనున్నాడు. పాకిస్తాన్‌తో జరిగే వైట్ బాల్ సిరీస్‌లో జోష్ ఇంగ్లీష్ బాధ్యతలు చేపట్టనున్నారు. జోష్ ఇంగ్లీష్ కెప్టెన్సీకి సంబంధించి, పాకి స్థాన్‌తో జరిగే సిరీస్‌కు మాత్రమే అతన్ని కెప్టెన్‌గా నియమించారని తెలుస్తోంది. దీని వెనుక కారణం ఖచ్చితంగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ. దీని కోసం నవంబర్ 22 నుండి భారత్- ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఆస్ట్రేలియా రెగ్యులర్ వన్డే కెప్టెన్ పాట్ కమిన్స్, టి20 కెప్టెన్ మిచెల్ మార్ష్ దీని కోసం సన్నద్ధమవుతున్నారు. అందువల్ల పాకిస్తాన్‌తో సిరీస్‌లో వీరు ఆడడం లేదు. పాకిస్థాన్‌తో జరిగే సిరీస్‌లో మూడో వన్డే నుంచి ఆస్ట్రేలియా జట్టుకు జోష్ ఇంగ్లీష్ నాయకత్వం వహిస్తాడు. నవంబర్ 10న ఇరు దేశాల మధ్య మూడో వన్డే జరగనుంది. ఆ తర్వాత నవంబర్ 18 వరకు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ప్రస్తుతం జరుగుతున్న పాకిస్థాన్ తో జరిగే రెండో వన్డేలో పాట్ కమిన్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపడుతున్నారు. ఆ తర్వాత మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్టీవ్ స్మిత్‌లతో పాటు ఈ ఆటగాళ్లంతా వన్డే సిరీస్‌కు దూరమై భారత్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నారు.



## ఐపీఎల్ వేలంలోకి 42 ఏళ్ల ఆటగాడు?

ఐపీఎల్ వేలం ఈసారి ఉత్కంఠగా సాగనుంది. చాలా మంది పెద్ద ఆటగాళ్లు వేలంలో భాగం కానున్నారు. గత సీజన్‌లో తమ జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించిన చాలా మంది ఆటగాళ్లు ఈసారి విడుదలైన తర్వాత వేలంలో భాగం కానున్నారు. ఈసారి 42 ఏళ్ల వెటరన్ ప్లేయర్ కూడా వేలం కోసం నమోదు చేసుకున్నాడు. ఈ ఆటగాడు 13 ఏళ్ల తర్వాత వేలానికి వచ్చాడు. అయితే ఈ ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ కూడా అయ్యాడు.జేమ్స్ ఆండర్సన్ వేలంలో భాగం కానున్నాడు. ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ ఈసారి మెగా వేలానికి రిజిస్టర్ చేసుకున్నాడు. 42 ఏళ్ల వయస్సులో జేమ్స్ అండర్సన్ ఫ్రాంచైజీ క్రికెట్ ఆడాలని తన కోరికను వ్యక్తం చేశాడు. 22 ఏళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడి జూలైలో రిటైరైన అండర్సన్, తొలిసారిగా ఐపీఎల్‌లో ఆడటం చూడవచ్చు. పదవీ విరమణ చేసిన ఒక నెల తర్వాత అండర్సన్ ఫ్రాంచైజీ క్రికెట్‌ను అనుభవించడాన్ని ఎంచుకోవచ్చని సూచించాడు. 42 ఏళ్ల అండర్సన్ బేస్ ధర రూ.1.25 కోట్లు కాగా.. 13 సీజన్ల సుదీర్ఘ విరామం తర్వాత వేలంలోకి అడుగుపెట్టనున్నాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌ను కలిగి ఉన్న బౌలర్, 2011- 2012 వేలంలో అమ్ముడుపోని తర్వాత ఐపీఎల్‌లో అరంగేట్రం చేయలేదు. అండర్సన్ 2014 నుండి వార్విక్‌షైర్‌తో లాంక్‌షైర్ తరపున టి20 మ్యాచ్ ఆడినప్పటి నుండి ఎటువంటి టి20 క్రికెట్ ఆడలేదు. ఇంగ్లండ్‌కు చెందిన ఈ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ 19 టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో అతను చివరి మ్యాచ్ 2009లో ఆడాడు. ఇందులో 18 వికెట్లు తీశాడు.



## రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు..


### టీమిండియా మాజీ ఆటగాడు కీలక వ్యాఖ్యలు

న్యూజిలాండ్‌తో సిరీస్ తర్వాత టీమిండియా ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఇక్కడ ఆస్ట్రేలియాతో టీమిండియా ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 22న జరగనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఆడడం కష్టం కాబట్టి టీమ్ ఇండియా బాధ్యతలు ఎవరు తీసుకుంటారనేది ఈ మ్యాచ్ ముందున్న అతిపెద్ద ప్రశ్న. వ్యక్తిగత కారణాల వల్ల రోహిత్ శర్మ ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా టూర్‌కు జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో అతను జట్టుకు నాయకత్వం వహించగలడని నమ్ముతారు. అయితే రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని టీమిండియా మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ అంటున్నాడు. జట్టు కెప్టెన్సీ గురించి మహ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. ప్రస్తుత జట్టులో కెప్టెన్సీకి రిషబ్ పంత్ అతిపెద్ద పోటీదారు అని చెప్పాడు. పంత్ కెప్టెన్‌కు అర్హుడు. పంత్ ఎప్పుడు ఆడినా, అతను ఎల్లప్పుడూ టీమ్ ఇండియాను ఫ్రంట్ ఫుట్‌లో ఉంచుతాడు. అతను ఎప్పుడూ టీమ్ ఇండియాను గెలిపించడానికి ప్రయత్నిస్తాడు. అతను ప్రతి సందర్భంలోనూ పరుగులు చేయగలడు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో పరుగులు సాధించాడు. భారత్ టర్నింగ్ పిచ్‌పై కూడా పరుగులు సాధించాడు. అతను పూర్తి బ్యాట్స్‌మెన్ అని చెప్పాడు. పంత్‌ను ప్రశంసిస్తూ.. "పంత్ తన చివరి మ్యాచ్ ఆడినప్పుడు అతను లెజెండ్‌గా రిటైర్ అవుతాడు. అతని వికెట్ కీపింగ్ మెరుగుపడిరది. అతను న్యూజిలాండ్‌తో క్రీజులో ఉన్న సమయానికి న్యూజిలాండ్ కష్టాలు పెరిగాయి. కాబోయే కెప్టెన్ కోసం టీమ్ ఇండియా వెతుకుతున్నట్లయితే పంత్‌ను మించిన ఆప్షన్ మరొకటి లేదని తెలిపాడు.

## ఏటీపీ ఫైనల్స్‌కు మాజీ చాంపియన్ దూరం!

ఈ ఏడాది ఆఖర్లో జరుగబోయే ఏటీపీ ఫైనల్స్ కళ తప్పనుంది. ఇటలీలోని టురిన్ వేదికగా నవంబర్ 10 నుంచి జరుగబోయే ఈ టోర్నీకి ఇప్పటికే పలువురు స్టార్లు దూరం కాగా.. ఇప్పుడు మాజీ చాంపియన్ నొవాక్ జకోవిచ్ సైతం ఈ పోటీల్లో పాల్గొనడం లేదు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని జకోవిచ్ టోర్నీ నుంచి వైదొలిగాడు. 2023లో ఏటీపీ ఫైనల్స్ చాంపియన్ అయిన జకో చివరగా షాంఘై మాస్టర్స్‌లో ఆడాడు. ఆ టోర్నీ ఫైనల్లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో ఓడిన అతడు మళ్లీ రాకెట్ పట్టలేదు.ప్రతిష్ఠాత్మక ఏటీపీ ఫైనల్స్‌కు దూరమవ్వడం తనకు ఎంతో బాధగా ఉందని జకోవిచ్ అన్నాడు. తన కోసం ఎదురుచూసే అభిమానులకు సారీ చెబుతూ టెన్నిస్ లెజెండ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు. 'ఏటీపీ ఫైనల్స్‌కు అర్హత సాధించడం నిజంగా పెద్ద గౌరవం. టురిన్‌లో ఆడేందుకు నేను ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నా. అయితే.. గాయం కారణంగా వచ్చే వారం మొదలయ్యే ఆ టోర్నీలో నేను పాల్గొనడం లేదు అని జకోవిచ్ ఓ ప్రకటనలో వెల్లడిరచాడు. ఏటీపీ ఫైనల్స్‌లో నన్ను చూడాలని కోరుకుంటున్న అభిమానులు క్షమించండి. ఆ టోర్నీలో ఆడనున్న ప్రతి ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. మిమ్మల్ని త్వరలోనే కలుస్తాను' అంటూ జోకర్‌గా పేరొందిన తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ సమయంలో జకోవిచ్ మోకాలి కండరాల గాయంతో బాధ పడ్డాడు. ఆ గాయం మళ్లీ తిరగబెట్టడంతో అతడు ఏటీపీ ఫైనల్స్ ఆడకూడదనే నిర్ణయానికి వచ్చాడు.

## మహమ్మద్ కైఫ్ కామెంట్స్ వైరల్?



మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ఇటీవల టీం ఇండియా గురించి సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ తర్వాత భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా యువ ఆటగాడి రిషభ్ పంత్ ని నియమించాలని అన్నాడు. పంత్ చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు, కీపింగ్ కూడా బాగా చేస్తున్నాడు. అతను ఆడిన కొన్ని ఇన్నింగ్స్‌లు జట్టును గెలిపించాయి. మరోవైపు, రోహిత్ శర్మ న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లలో బాగా ఆడలేకపోయాడు. అతని కెప్టెన్సీ నిర్ణయాలు కూడా కొందరికి అర్థం కాలేదు. ఈ కారణంగా అతనిపై విమర్శలు వస్తున్నాయి. అయితే, భారత క్రికెట్ బోర్డు జస్ప్రీత్ బుమ్రాను రోహిత్ శర్మకు డెప్యూటీగా ఎంచుకుంది. అంటే, రోహిత్ లేనప్పుడు బుమ్రా జట్టును నడిపించాలి. మహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ 'రిషభ్ పంత్ ఒక్కడే ప్రస్తుత జట్టులో కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. రోహిత్ శర్మకు తర్వాత అతను చాలా బాగా సరిపోతాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా లాంటి కష్టమైన పిచ్‌లలో కూడా అతను చాలా మ్యాచ్‌లు గెలిపించాడు. పిచ్ ఎలా ఉన్నా, స్పిన్ అయినా, ఫాస్ట్ అయినా అతను నమ్మకంగా ఆడుతాడు' అని చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రిషభ్ పంత్ అత్యధిక రన్స్ చేశాడు. భారత జట్టు ఈ సిరీస్ ఓడిపోయినా, పంత్ మాత్రం జట్టుకు ఒకే ఒక్క ఆశాకిరణంలా నిలిచాడు. 'రోహిత్ శర్మ తర్వాత భారత జట్టుకు కెప్టెన్‌గా రిషభ్ పంత్ చాలా బాగుంటాడు. అతను టెస్ట్ క్రికెట్‌లో ఒక లెజెండ్ అవుతాడు. అతని కీపింగ్ చాలా మెరుగుపడిరది. పంత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు న్యూజిలాండ్ ఆటగాళ్లు ఎలా ఇబ్బంది పడ్డారో మనం చూశాం. ప్రస్తుత ఆటగాళ్లలో పంత్‌కు రోహిత్ శర్మ స్థానంలో టెస్ట్ క్రికెట్ కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోవడానికి కావాల్సిన ప్రతిభ, అనుభవం, నైపుణ్యాలు ఉన్నాయి' అని కైఫ్ అన్నాడు. అతను ఈ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం ఇండియన్ క్రికెట్ వరల్డ్ లో పెను సంచలనంగా మారింది. అతని కామెంట్స్ బాగా వైరల్ అవుతుంది పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి.

## ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్..

### భారత్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం!



న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయిన విషయం తెలిసిందే. సొంతగడ్డపై సిరీస్ కోల్పోవడమే కాకుండా.. వైట్ వాష్ ఇవ్వడంతో భారత జట్టుపై విమర్శల వర్షం కురుస్తోంది.కివీస్ టెస్ట్ సిరీస్ ఘోర వైఫల్యం నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ క్రమంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాటర్లు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను వారం ముందుగానే కంగారో గడ్డపైకి పంపనుంది. న్యూజిలాండ్ సిరీస్‌లోని మొదటి టెస్టులో ఆడిన కేఎల్ రాహుల్ పూర్తిగా నిరాశపరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో 12 రన్స్ చేశాడు. గిల్ అందుబాటులోకి రావడం, పేలవ ఫామ్ కారణంగా.. మిగితా రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం అయ్యాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి ఎంపికైన రాహుల్.. ప్రాక్టీస్ కోసం ముందుగానే ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టనున్నాడు. నవంబర్ 7 నుంచి ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో రాహుల్ ఆడే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 5 టెస్టులు ఆడిన రాహుల్.. 187 పరుగులు మాత్రమే చేశాడు. ప్రస్తుతం తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కుతుందో లేదో చూడాలి. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు. విదేశీ గడ్డపై ఆడిన అనుభవం జురెల్‌కు లేకపోవడంతో అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ముందుగానే ఆస్ట్రేలియాకు పంపిస్తోంది. జురెల్ కూడా ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో ఆడనున్నాడని తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు ఆరంభం కానుంది. ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం అన్న విషయం తెలిసిందే.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్

## కోర్టు మెట్లు ఎక్కిన మరో సెలబ్రిటీ కపుల్స్



ఈ మధ్య కాలంలో సెలబ్రిటీ కపుల్స్ డైవర్స్ సినీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒక సౌత్ ఇండియాలోని చిన్న ఇండస్ట్రీ నుండి వచ్చి పాన్ ఇండియా వైడ్‌గా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఓ హీరో ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. విడాకుల విషయం కాకున్నా ఆ సెలబ్రిటీ కపుల్ కోర్టుకి వెళ్లి వింతండవాదం చేశారు. ఆ స్టార్ హీరోతో పాటు ఆమె కూడా మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్. ఇంతకీ ఆ సెలబ్రిటీ కపుల్ ఎవరు.. వారి మధ్య ఏమైందంటే.. 'కెజిఎఫ్' సినిమాతో దేశ వ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కన్నడ స్టార్ హీరో 'యశ్'. అతని భార్య రాధికా పండిట్ కూడా హీరోయిన్ గా మంచి పేరు సంపాదించుకుంది. అయితే వీరిద్దరూ తాజాగా కోర్టు మెట్లెక్కారు. కానీ.. అది విడాకుల విషయమో, మరో గొడవో కాదు జస్ట్ యాడ్ కోసం. యశ్ లాయర్ ఒక ప్రముఖ ఆయిల్ కంపెనీ కోసం ఒక ప్రకటన చేశారు. ఇందులో యశ్ వైఫ్ రాధికా పండిట్ మోసపోయిన కస్టమర్ పాత్రలో నటించింది. కాగా కంపెనీ యొక్క నిజమైన వంట నూనెను నిరూపించడానికి యశ్ వాదించాడు. ఈ రియల్ లైఫ్ కపుల్ రీల్ లైఫ్ లో కూడా కలిసి నటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయిపోతున్నారు. మరోవైపు యశ్.. తదుపరి చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయిపల్లవి, కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అడ్వాణీ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో ఒకరు హీరోయిన్‌గా నటించే ఛాన్సెస్ ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ నిమిత్తం భారీ సెట్లు వేశారు. అది కూడా ఫారెస్ట్ భూమిలో. ఇదే ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. యష్ నటిస్తున్న ఈ 'టాక్సిక్' మూవీ చిత్రం కొన్ని రోజుల క్రితం బెంగళూరులోని %ఎమ్‌% ల్యాండ్స్‌లో ప్రారంభమైంది. ఇక్కడ భారీ సెట్‌ను వేశారు మేకర్స్. అయితే ఈ సినిమా షూటింగ్ కోసం ఆ భూమిలో చెట్లన్నీ నరికేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వాధికారులు అక్కడ దిగారు.

## మూడు భాగాలుగా 'రామాయణ'

### మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి



రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.

## గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టిన హీరోయిన్ నేహా శెట్టి



ఇప్పుడు సోషల్ మీడియా ప్రపంచంలో ఎక్కడ చూసిన సెలెబ్రిటీల రేర్ పిక్స్ తెగ ట్రెండ్ అవుతోన్న విషయం తెలిసిందే. తమ అభిమాన స్టార్స్ చిన్నప్పటి ఫోటోలను అభిమానులు తెగ వైరల్ చేస్తున్నారు. అలాగే సినీతారలు కూడా తమ చిన్నప్పటి జ్ఞాపకాలను నెట్టింట అభిమానులతో పంచుకుంటున్నారు. తాజాగా ఇప్పుడు ఓ చిన్నారి ఫోటో నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో తమ ఫేమరెట్ స్టార్స్ చైల్డ్ హుడ్ ఫోటోస్ గుర్తించేందుకు నెటిజన్స్ సైతం తెగ ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. అందుకే ఇప్పుడు మీ కోసం ఈ స్టార్ హీరోయిన్ చిన్ననాటి ఫోటో తీసుకు వచ్చాము. పైన ఫోటోలో క్యూట్ క్యూట్ చూపులతో ముద్దులొలుకుతున్న బుజ్జి పిల్ల ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్. తనే హీరోయిన్ నేహా శెట్టి. మొదటి తోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ ఒక్క ఈ అమ్మడు క్రేజ్ మార్చేసింది. అదే డీజే టిల్లు ఈ తో నేహాకు అబ్బాయిల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ ఒక్క తో తన అందాలలో కుర్రాళ్ల మతులు పోగొట్టింది. ముఖ్యంగా మీమ్స్ రాయుళ్లకు ఈ ముద్దు గుమ్మ లో చెప్పిన డైలాగ్స్ తెగ వాడేస్తున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఈ అమ్మడు ట్రెం డ్ సెట్టర్‌గా మారింది. డీజే టిల్లును ముప్పు తిప్పలు పెట్టిన రాధిక అలియాస్ నెహాశెట్టికి నెట్టింట విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. డైరెక్టర్ పూరి తనయుడు ఆకాశ్ హీరోగా నటించిన మెహబూబా తో తెలుగు పరిచయ మైన నేహా శెట్టి.. ఆ తర్వాత గల్లిరౌడీ మూవీ తో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యింది. ఇక యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ సరసన డీజే టిల్లు తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. ఈ మూవీలో రాధికా అంటూ టిల్లు చెప్పే డైలాగ్స్ నెట్టింట్లో యమ క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ తర్వాత నేహాకు తెలుగులో వరుస ఆఫ ర్స్ వచ్చా యి. ప్రస్తుతం నెట్టింట ఫుల్ యా క్టివ్ అయ్యింది నేహా శెట్టి. తాజాగా ఈ అ మ్మడు షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి.



## నేషనల్ క్రష్ ఇమేజ్‌ను క్యాష్ చేసుకుంటున్న రష్మిక

కన్నడ తో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన రష్మిక మందన్న తెలుగు ఇండస్ట్రీలో స్టార్ ఇమేజ్ అందుకున్నారు. ఆ హైప్‌తోనే నేషనల్ క్రష్ ఇమేజ్ సొంతం చేసుకొని బాలీవుడ్ మేకర్స్‌ను కూడా ఎట్రాక్ట్ చేశారు. అదే జోరులో బాలీవుడ్ మూవీస్‌ని కూడా లైన్‌లో పెట్టారు మన శ్రీవల్లి. షార్ట్ స్పాన్‌లోనే సౌత్‌లో టాప్ లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక మందన్న ఇప్పుడు బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే నార్త్ జర్నీలో ముందు కాస్త తడబడినట్టుగా కనిపించిన రష్మికకు ఇప్పుడు మాత్రం అన్నీ పాజిటివ్ సైన్సే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా నేషనల్ క్రష్ ఇమేజ్‌ను పర్ఫెక్ట్ క్యాష్ చేసుకుంటూ వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. యానిమల్ సక్సెస్ తరువాత రష్మిక బాలీవుడ్‌లోనూ మోస్ట్ వాంటెడ్‌గా మారిపోయారు. రీసెంట్‌గా బాలీవుడ్‌లో క్రేజీ ప్రాజెక్ట్స్ సైన్ చేశారు ఈ బ్యూటీ. సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సికందర్‌తో పాటు విక్కీ కౌషల్‌కు జంటగా చావా మూవీలో నటిస్తున్నారు. తాజాగా మరో కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు ఈ బ్యూటీ. లేటెస్ట్ సెన్సేషన్ ముంజ్య మూవీ దర్శకుడు ఆదిత్య సత్పోదర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'థమా' లో నటిస్తున్నారు ఈ బ్యూటీ. ఆయుష్మాన్ ఖుర్రాన హీరోగా తెరకెక్కుతున్న ఈ నెక్ట్స్ ఇయర్ దీపావళికి రిలీజ్ కానుంది.